



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక **PEN POWER TELUGU DAILY** ప్రశ్నించడం మన హక్కు





సంపుటి : 11 సంచిక : 225 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం సోమవారం 21 ఏప్రిల్ 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 225 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM MON 21 APRIL 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur










# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 సంచిక : 225 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం సోమవారం 21 ఏప్రిల్ 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 225 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM MON 21 APRIL 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Prakasam, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur


# చంద్రబాబు చిన్న పిల్లాడు చెప్పినా వింటారు

### చంద్రబాబు నిజమైన టైమ్ ట్రావెలర్.. ఎవరైనా అంగీకరించాల్సిందే!: డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు

- చంద్రబాబు జన్మదినం
- అసెంబ్లీ హాల్ లో చంద్రబాబు ప్రసంగాల పుస్తకం ఆవిష్కరణ
- హాజరైన రఘురామకృష్ణరాజు
- చంద్రబాబు భవిష్యత్తును ముందుగానే ఊహించగలరని కితాబు



**పెన్ పవర్ డెస్క్:** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పుట్టిన రోజు సందర్భంగా అసెంబ్లీ హాల్ లో జరిగిన చంద్రబాబు ప్రసంగాల పుస్తకం ఆవిష్కరణ కార్యక్రమానికి డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చంద్రబాబు విజన్‌ను ఎంతటి వ్యతిరేకులైనా అంగీకరించాల్సిందేనని అన్నారు. భవిష్యత్తును ముందుగానే ఊహించగల నిజమైన 'టైమ్ ట్రావెలర్' చంద్రబాబు అని అభివర్ణించారు. మహాత్మా గాంధీలోని ఓర్పు, సుభాష్ చంద్రబోస్‌లోని విప్లవ ధోరణి చంద్రబాబులో కనిపిస్తాయని, అయితే సహనం, ఓర్పు ఎక్కువగా ప్రదర్శిస్తూ అప్పుడప్పుడు విప్లవ స్ఫూర్తిని కూడా చూపిస్తారని వ్యాఖ్యానించారు. విదేశాల్లో ఉన్నా కూడా వీడియో, టెలికాన్ఫరెన్సుల ద్వారా రాష్ట్ర వ్యవహారాలను సమీక్షిస్తారని, ఆయన పనితీరు అలాంటిదని రఘురామ వివరించారు. ఇంతటి గొప్ప నాయకుడితో కలిసి పనిచేసే అవకాశం రావడం ఆలస్యమైనా, ఇప్పుడు లభించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. విజనరీ లీడర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని వెల్లడించారు. చంద్రబాబు తత్వాన్ని అర్థం చేసుకున్న వారు ఎవరైనా గొప్పగా రాణిస్తారని ఆయన అన్నారు. దురభిమానులు కాకుండా, మంచి అభిమానులు కలిగిన ఏకైక నాయకుడు చంద్రబాబు అని తాను చాలామందికి చెప్పానని వివరించారు. పార్టీలోని నాయకులంతా చంద్రబాబు వ్యక్తిత్వాన్ని ప్రేమిస్తారని పేర్కొన్నారు. చంద్రబాబుకు సమయపాలనపై అంత పట్టింపు ఉండదేమోనని తాను కూడా మొదట్లో భావించానని, కానీ దాని వెనుక ఉన్న కారణాన్ని తర్వాత గ్రహించానని రఘురామ తెలిపారు. చిన్నవారు చెప్పే కొత్త విషయాలను సైతం ఎంతో శ్రద్ధగా వింటారని, ఆ క్రమంలో సమయాన్ని కూడా మరచిపోతారని, ఆయనొక నిత్య విద్యార్థి అని కొనియాడారు. ఈ నేర్చుకునే తత్వం వల్ల ఒకరిద్దరికి సమయం విషయంలో ఇబ్బంది కలిగినా, రాష్ట్రానికి మాత్రం భవిష్యత్తులో ఎంతో మేలు జరుగుతుందని స్పష్టం చేశారు.



## చంద్రబాబు గురించి ఈ విషయం ఒకరిద్దరికే తెలుసు

- చంద్రబాబు పుట్టినరోజు
- విషెస్ తెలియజేసిన కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్
- అమెరికాలో చాలామందికి చంద్రబాబు ఫీజులు కడుతుంటారని వెల్లడి

**పెన్ పవర్ డెస్క్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు గురించి కేంద్ర సహాయ మంత్రి, డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ఒక ఆసక్తికరమైన విషయాన్ని వెల్లడించారు. అమెరికాలో చాలామందికి చంద్రబాబు ఫీజులు కడుతుంటారని తెలిపారు. ఉన్నత విద్య అభ్యసించేందుకు వెళ్లిన ఎంతో మంది తెలుగు విద్యార్థులకు చంద్రబాబు ఆర్థికంగా అండగా నిలిచారని, వారి ఫీజులు చెల్లించి ఆదుకున్నారని పెమ్మసాని పేర్కొన్నారు. అయితే, ఈ సహాయం గురించి చాలామందికి తెలియదని, ఒకరిద్దరికి మాత్రమే తెలుసని అన్నారు. చంద్రబాబు జన్మదినం సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ పెమ్మసాని ఈ విషయాలు వెల్లడించారు..ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ... చంద్రబాబు కేవలం రాజకీయ నాయకుడే కాదని, ఎందరో విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసిన మార్గదర్శి అని కొనియాడారు. ముఖ్యంగా అమెరికాలో చదువుకోవాలనే ఆశతో వచ్చి, ఎవరైనా ఆర్థిక

వివరాలు 2లో..



## వలలో పడిన 32.5 కిలోల బొచ్చ చేప

### మనోడికి సండే రోజు చేపల వేట అదిరిపోయింది!

- రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఓ జాలరికి భారీ చేప దొరికిన వైనం
- భారీ చేపను చూసేందుకు తండోపతండలుగా తరలివస్తున్న ప్రజలు

**పెన్ పవర్ డెస్క్:** రోజూలాగే జీవనోపాధి కోసం మిడ్ మానేరు జలాశయంలో చేపల వేటకు వెళ్లిన ఓ మత్స్యకారుడికి ఊహించని అనుభవం ఎదు రైంది. వల లాగుతుండగా అది విపరీతంగా బరువుగా అనిపించడంతో మొదట ఆందోళన చెందినా, ఒడ్డుకు చేర్చాక అందులోని భారీ చేపను చూసి ఆశ్చర్యపోయాడు.

వివరాలు 2లో..



## ధైర్యం, సత్యాన్ని వారసత్వంగా పొందా..

### ఎక్స్ లో రాహుల్‌గాంధీ పోస్ట్

**పెన్ పవర్ డెస్క్:** భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ భారతీయులకు అణచివేతను ఎదిరించి, స్వాతంత్ర్యాన్ని సాధించే ధైర్యాన్ని ఇచ్చారని.. అదే ఆయన గొప్ప వారసత్వమని కాంగ్రెస్ మాజీ చీఫ్ రాహుల్ గాంధీ అన్నారు. తన ముత్తాత(నెహ్రూ) నుంచి తాను కూడా 'సత్యం, ధైర్యం'ను వారసత్వంగా పొందానని చెప్పారు. కాంగ్రెస్ నేత సందీప్ దీక్షిత్‌తో పోడ్ కాస్ట్ తరహాలో తాను చేసిన చర్చను రాహుల్ గాంధీ శనివారం తన 'ఎక్స్' ఖాతాలో, యూట్యూబ్ చానెల్ లో పోస్ట్ చేశారు."నెహ్రూ మనకు రాజకీయాలు నేర్పలేదు. భయాన్ని ఎదిరించి

వివరాలు 2లో..

## నాన్నగారికి పుట్టినరోజు శుభాకాంక్షలు..

### చంద్రబాబుకు లోకేశ్ బర్త్‌డే విషెస్



**పెన్ పవర్ డెస్క్:** వజ్రోత్సవ (75వ) పుట్టిన రోజు జరుపుకుంటున్న ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుకు సోషల్ మీడియా వేదికగా బర్త్‌డే విషెస్ వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికే సినీ, రాజకీయ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు సీబీఎన్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. తాజాగా చంద్రబాబునాయుడికి ఆయన కుమారుడు, మంత్రి నారా లోకేశ్ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. "నాన్నగారికి శుభాకాంక్షలు. నా స్ఫూర్తి

వివరాలు 2లో..

## కుష్బూ ఎక్స్ అకౌంట్ ను హ్యాక్ చేశారు!

- కుష్బూ ఎక్స్ అకౌంట్ లో విదేశీ భాషలో ట్వీట్లు
- ఇన్ స్టాగ్రామ్ ద్వారా అందరికీ ఈ విషయం తెలియజేసిన కుష్బూ
- 9 గంటలకు పైగా తాను ఎక్స్ లోకి లాగిన్ కాలేకపోతున్నానని వెల్లడి

**పెన్ పవర్ డెస్క్:** ప్రముఖ నటి, రాజకీయ నాయకురాలు కుష్బూ సుందర్ తన సోషల్ మీడియా ఖాతా విషయంలో ఇబ్బందికర పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. తన ట్విట్టర్ (ప్రస్తుతం ఎక్స్) ఖాతా హ్యాకింగ్‌కు గురైందని, దానిని పునరుద్ధరించడంలో సహాయం చేయాలని ఆమె ఇన్‌స్టాగ్రామ్ వేదికగా అత్యవసర విజ్ఞప్తి చేశారు. ఈ పరిణామం ఆమె అభిమానుల్లో, అనుచరుల్లో ఆందోళన రేకెత్తించింది. ప్రస్తుతం ఆమె ఎక్స్ ఖాతాలో విదేశీ భాషలో పలు ట్వీట్లు

వివరాలు 2లో..



## చంద్రబాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన రేవంత్ రెడ్డి, షర్మిల

- చంద్రబాబు పుట్టినరోజు
- సోషల్ మీడియాలో ఎక్కడ చూసినా చంద్రబాబుకు బర్త్ డే విషెస్
- ట్వీట్లు చేసిన రేవంత్ రెడ్డి, షర్మిల

**పెన్ పవర్ డెస్క్:** ఏపీ సీఎం, తెలుగుదేశం పార్టీ జాతీ య అధినేత చంద్రబాబు నేడు (ఏప్రిల్ 20) పుట్టినరోజు జరుపు కుంటున్నారు. ఈ సందర్భంగా ఆయన కు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. "ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డు గారికి

వివరాలు 2లో..



## హైదరాబాదులో ప్రైవేట్ బస్ ఓనర్ల సమావేశం.. తనను పిలవలేదంటూ జేసీ ప్రభాకర్ రెడ్డి ఆగ్రహం

- ప్రైవేట్ బస్ ఓనర్లలో కొందరు చేతకానివాళ్లు ఉన్నారంటూ జేసీ తీవ్ర వ్యాఖ్యలు
- అలాంటి అసమర్థులే బస్సులు లీజుకు ఇస్తుంటారని వ్యాఖ్యలు
- లీజుకు ఇచ్చిన బస్సులు అనంతపురం జిల్లాలో తిరగనివ్వబోమని హెచ్చరిక
- సొంత బస్సులైతేనే తిరగనిస్తామని స్పష్టీకరణ

**పెన్ పవర్ డెస్క్:** ప్రైవేట్ బస్సులను లీజుకు ఇచ్చే పద్ధతిపై టీడీపీ సీనియర్ నేత, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కొందరు ప్రైవేట్ బస్సు యాజమాన్యాల తీరుపై ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్‌లో ప్రైవేట్ బస్సు యజమానులు నిర్వహించిన సమావేశాన్ని ప్రస్తావిస్తూ, తనను ఆ సమావేశానికి పిలవకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ సమావేశానికి ఆహ్వానించకపోయినా తనకు ఎలాంటి నష్టమూ లేదని అన్నారు.


వివరాలు 2లో..



## ఏపీ, తెలంగాణలో ఘనంగా చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు

- ఏపీ సీఎం చంద్రబాబు 75వ పుట్టినరోజు
- మంగళగిరిలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో చంద్రబాబు బర్త్‌డే వేడుకలు
- 75 కిలోల కేక్ కట్ చేసిన టీడీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు
- హైదరాబాద్‌లోని ఎన్‌టీఆర్ ట్రస్టు భవన్‌లో సంబరాలు

వివరాలు 2లో..



#### జమ్మూ కాశ్మీర్‌లో వానల బీభత్సం..

## విరిగిపడిన కొండచరియలు.. ముగ్గురు సజీవ సమాధి



**పెన్ పవర్ డెస్క్:** జమ్మూకాశ్మీర్‌లో భారీ వర్షాలు భీభత్సం సృష్టించాయి. ఆదివారం (ఏప్రిల్20) తెల్లవారు జామున రాంబన్ జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాల కారణంగా వరదలు సంభవించాయి. నష్రీ, బనిహాల్ ప్రాంతాల మధ్య దాదాపు 12చోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. సమీప ప్రాంతాలు బురదల్లో చిక్కుకుపోయాయి. జమ్మూ, శ్రీగర్ హైవేపై రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి.

వివరాలు 2లో..



## ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నియోజకవర్గం.. పిఠాపురంలో దళితులపై గ్రామ బహిష్కరణ

**పెన్ పవర్ డెస్క్:** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నియోజకవర్గమైన పిఠాపురంలో దళితులపై గ్రామ బహిష్కరణ ఘటన చర్చనీయాంశమైంది. కాకినాడ జిల్లా పిఠాపురం మండలం మల్లం గ్రామంలో దళితులపై గ్రామ బహిష్కరణ విధిస్తూ అగ్రవర్ణాల కుల పెద్దలు హుకుం జారీ చేశారు. గ్రామంలో ఉన్న షాపులు, హొటళ్లలో ఏ విధమైన వస్తువులను దళితులకు విక్రయించరాదంటూ అగ్రవర్ణాలు హుకుం జారీ చేశాయి. ఏప్రిల్16వ తారీఖున గ్రామంలో అగ్రవర్ణానికి చెందిన వారి ఇంటి దగ్గర కరెంటు పని చేస్తూ విద్యుత్ ఘాతానికి గురై పల్లపు సురేష్ అనే వ్యక్తి మృతి చెందాడు. పల్లపు సురేష్ కుటుంబానికి న్యాయం చేయాలంటూ మల్లం

వివరాలు 2లో..

# 23వ తేదీ లోపల ఈ కేవైసీ పూర్తి చేసుకోండి

## తహసిల్దార్ కృష్ణారెడ్డి

**సీతారాంపురం పెన్ పవర్ -ఏప్రిల్ 19**

సీతారాంపురం మండలంలోని రేషన్ కార్డుదారులందరికీ తెలియజేయుట ఏమనగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పౌరసరఫరాల శాఖ వారి ఆదేశానుసారం శ్రీయుత సంయుక్త కలెక్టర్ శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు వారి సూచనల మేరకు రైస్ కార్డులో ఉన్న ప్రతి కుటుంబ సభ్యులు సంబంధిత రేషన్ షాప్ డీలరు లేదా గ్రామ రెవెన్యూ అధికారి ద్వారా ఈ నెల 23వ తేదీ లోపు ఈ కేవైసీ ప్రక్రియను పూర్తి చేసుకోవాలి. రైస్ కార్డులో నమోదై నేటికీ ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరూ వారి యొక్క ఆధార్ కార్డును సమీప ఆధార్ కేంద్రం నందు అప్డేట్ చేసుకొని వెంటనే ఈ కేవైసీ కూడా పూర్తి చేసుకొనవలెను. అలా ఈ కేవైసీ పూర్తికాని సభ్యులకు తదుపరి నెల నుండి నిత్యవసర సరుకులు నిలిపి వేయబడును. మరియు ఇంకను ఈ కేవైసీ పూర్తికాని సభ్యుల జాబితాను సంబంధిత రేషన్ షాప్ డీలర్ వద్ద అందుబాటులో ఉంచడం అయినది కావున మండలంలోని అందరూ చౌక ధరల దుకాణదారులు మరియు సంబంధిత గ్రామ రెవెన్యూ అధికారులు సదర్ జాబితాలోని సభ్యులకు అవగాహన కల్పించి ప్రతి ఒక్క వాయిస్ కార్డు లోని సభ్యులకు ఈ కేవైసీ పూర్తి చేయాలి మరియు గ్రామంలో లేని వారికి సమీప బంధువుల చేత తెలియపరచి వారికి కూడా ఈ కేవైసీ పూర్తి చేయాలని ఈ విషయం ప్రతి ఒక్క రైస్ కార్డు దారుణకు తన వంతు బాధ్యత వహించి. ఈ కేవైసీ పూర్తి చేసుకున్న వలసిందిగా శనివారం మీడియా సమావేశంలో తహసిల్దార్ కృష్ణారెడ్డి తెలిపారు.

పెన్ పవర్
నెల్లూరు । తిరుపతి । చిత్తూరు

### ఎమ్మెల్యే ఆధ్వర్యంలో చంద్రన్నకు

# ఆకాశమంత అభిమానాన్ని చాటిన ప్రజానీకం

### 75 ఏళ్ల నవ యువ నాయకుడు చంద్రన్నకు ఘనంగా 75వ జన్మదిన వేడుకలు





**ఉదయగిరి పెన్ పవర్ ఏప్రిల్ 20**

ఉదయగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో వాడవాడల నవనిర్మాణ దీక్ష దక్షుడు అమరావతి రూపశిల్పి పట్టిసీమ పోలవరం నిర్మాణ కృషివలుడు నేటి దేశ రాజకీయంలో పరిణితి చెందిన రాజనీతిజ్ఞుడు యువతకు స్ఫూర్తి ప్రదాత ప్రజా శ్రేయస్సు అతని ధ్యేయం కాలంతో పోటీ పడే తెలుగు చంద్రుడు, సవాళ్లను స్వీకరిస్తూ సంక్షోభంలోనూ అద్భుతాలు సృష్టించగల సైనికులు అలుపెరగని పోరాటయోధుడు ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. 75 ఏళ్ల నవ యువ నాయకుడు చంద్రన్న పుట్టినరోజును పురస్కరించుకొని వింజమూరు ప్రధాన పార్టీ కార్యాలయంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. యువత పెద్ద ఎత్తున పాల్గొని రక్తదానం చేసి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలోని 8 మండలాలలో మండల నాయకుల ఆధ్వర్యంలో చంద్రన్న పుట్టినరోజు వేడుకలను నాయకులు కార్యకర్తలు అభిమానుల ఆధ్వర్యంలో ఘనంగా



నిర్వహించారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ జలదంకి,కలిగిరి, వింజమూరు ,ఉదయగిరి, మండలాల్లో జరిగిన పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు పురస్కరించుకొని నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటికే అభివృద్ధి పనులు చేపట్టి పూర్తి చేసుకున్న 75 అభివృద్ధి కార్యక్రమాలను మండుటెండను సైతం లెక్కచేయక సుడిగాలి పర్యటన చేస్తూ ఎంతో ఓర్పు నేర్పుతో ఎమ్మెల్యే ప్రారంభించారు. ముఖ్యంగా సిసి రోడ్లు, అంగన్వాడీ భవనాలు, నూతన భవనాలు, గోకులం షెడ్లను ప్రారంభించారు. నాయకులు అభిమానులు చంద్రన్న పై ఆకాశమంత అభిమానాన్ని చాటుతూ పోటీపడి మరి పెద్ద ఎత్తున పుట్టినరోజు సంబరాలు చేసుకున్నారు. ఎమ్మెల్యే చేపట్టిన కార్యక్రమాలలో వేలాదిగా టిడిపి నాయకులు కార్యకర్తలు హాజరై పండుగ వాతావరణం లో అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అపారమైన అనుభవం సమర్థవంతమైన పాలనతో రాష్ట్రానికి మంచి భవిష్యత్తు అందించే ఏకైక నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి జన్మదిన వేడుకల్లో పాల్గొని చంద్రన్నకు శుభాకాంక్షలు తెలిపి ఆశీస్సులు అందించిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులకు ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి మాజీ జడ్పీ చైర్మన్ పొన్నుబోయిన చంచల బాబు యాదవ్ ఎనిమిది మండలాల మండల కన్వీనర్లు మండల నాయకులు కూటమి నేతలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# జన్మభూమి రుణం తీర్చుకుంటున్న జననాయకుడు చంద్రబాబు

### వజ్రోత్సవ జన్మదిన శుభాకాంక్షలు



**సీతారామపురం పెన్ పవర్ - ఏప్రిల్ 19**

రాష్ట్రం బాగుండాలన్న భవిష్యత్తు తరాల బాగుండాలన్న సీఎంగా నారా చంద్రబాబు నాయుడు ఉండాలని తెలుగుదేశం పార్టీ నేతలు పేర్కొన్నారు ప్రజా సంక్షేమం సారధి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 జన్మదిన సందర్భంగా ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆదేశాలు మేరకు సీతారాంపురం పట్టణ ఆదివారం బస్ స్టాండ్ సెంటర్ నందు నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు. టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం స్వీట్స్ పండ్లు బస్టాండ్ సెంటర్ నందు అందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమం వాడవాడలా జరగడం వల్ల ఎంతో సంతోషంగా ఉందని టిడిపి శ్రేణుల్లో ఉత్సాహం కనిపించింది. తర్వాత మీడియా సమావేశంలో మండల టిడిపి ప్రధాన కార్యదర్శి పిడుగు రమేష్ మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కొరకు ప్రతిక్షణం ఆలోచించే వ్యక్తి సంక్షేమం రెండు కళ్ళుగా చంద్రబాబు నాయుడు పాలన సాగిస్తున్నారని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి పాటుపడడంలో భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మండల టిడిపి ప్రధాన కార్యదర్శి పిడుగు రమేష్. మాజీ టిడిపి కన్వీనర్ చెన్నకేశవులు. మాజీ మండల ఉపాధ్యక్షులు రాజశేఖర్. టిడిపి నాయకుడు చంద్రారెడ్డి. గుర్రం జాషువా. టిడిపి యువ నాయకులు పసుపులే వికాస్ బాబు. నాగేశ్వరరావు. దేవర వెంకటేశ్వర్లు. జిల్లా పరిషత్ పాఠశాల చైర్మన్ తోట ఏడుకొండలు జనసేన నాయకులు గోగినేని గాంధీ తదితరులు పాల్గొన్నారు.



### వెంకటాచలంలో సీఎం చంద్రబాబు నాయుడు

# 75వ పుట్టినరోజు వేడుకలు







**వెంకటాచలం, (పెన్ పవర్) ఏప్రిల్ 20**

తెలుగురైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావూరి రాధాకృష్ణయ్య నాయుడు ఆధ్వర్యంలో వెంకటాచలంలోని సెయింట్ మేరీస్ మానసిక వికలాంగుల చిన్నారుల మధ్య ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. మొదటగా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు .సర్వేపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, చిన్నారులుతో కలిసి కేక్ కటింగ్ చేశారు. చిన్నారులకు భోజనం అందించిన టీడీపీ నాయకులు.

**అనంతరం రావూరి రాధాకృష్ణమ నాయుడు మాట్లాడుతూ...:** రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న సీఎం నారా చంద్రబాబు నాయుడు తన 28వ ఏటనే రాజకీయాల్లోకి వచ్చారు. ఇప్పటి వరకు 8 సార్లు శాసనసభ్యుడిగా ఎన్నికై ప్రజాసేవలో తరిస్తున్నారు. నాలుగో సారి ముఖ్యమంత్రిగా రాణిస్తూ ఆంధ్రప్రదేశ్ ఖ్యాతిని ప్రపంచ దశదిశలా వ్యాపింపచేసేందుకు కృషి చేస్తున్నారు. 14 ఏళ్ల పాటు ప్రతిపక్ష నేతగానూ వ్యవహరించి ప్రజా సమస్యలపై సంపూర్ణ అవగాహనతో పోరాటం సాగించారు. అప్పుడు విజన్ 2020తో ఉమ్మడి ఏపీలో ఐటీ విప్లవం సష్టించారు. లక్షలాది మంది ఐటీ ఉద్యోగాల్లో స్థిరపడేందుకు బాటలు వేశారు. ఇప్పుడు స్వర్ణాంధ్ర 2047 విజన్ రూపకల్పనతో దేశానికే దిక్సూచిగా నిలిచారు. అనుక్షణం ప్రజాసేవలో తరలించే నారా చంద్రబాబు నాయుడికి సంపూర్ణ ఆరోగ్యం అందించి, పది కాలాల పాటు రాష్ట్రాన్ని పాలించే శక్తిని ఇవ్వాలని దేవున్ని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర, తోటపల్లి గూడూరు మండల అధ్యక్షుడు సన్నారెడ్డి సురేష్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు కుంకాల దశరథనాగేంద్ర ప్రసాద్, టీడీపీ సీనియర్ నేత కట్టంరెడ్డి రాధాకృష్ణారెడ్డి, సర్వేపల్లి డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ చల్లా నాగార్జునరెడ్డి, ఈపూరు మురళీధర్ రెడ్డి, వల్లూరు రమేష్ నాయుడు, ఈపూరు సుబ్బారెడ్డి, మేదరమెట్ల కోదండరామనాయుడు, బాబు రెడ్డి, శ్రీనితారెడ్డి, వలిపి మునుస్వామి, నిక్కుదల రమేష్, డబ్బుగుంట సురేంద్ర, ఆస్తోటి నాగరాజు, వలిపి వెంకటేష్, సంఢి రమేష్, దొడ్ల అశోక్, దొడ్డక మురళి కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రం బాగుండాలంటే సీఎంగా చంద్రబాబు నాయుడు ఉండాలి

### కావలిలో ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు.

### కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించిన తెలుగు తమ్ముళ్లు



**కావలి పెన్ పవర్- ఏప్రిల్ 20**

రాష్ట్రం బాగుండాలన్నా, భవిష్యత్ తరాలు బాగుండాలన్నా సీఎం గా నారా చంద్రబాబు నాయుడు ఉండాలని తెలుగుదేశం పార్టీ నేతలు పేర్కొన్నారు. ప్రజా సంక్షేమ సారధి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ఆదేశాలతో కావలి పట్టణ టిడిపి కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం కావలి టిడిపి కార్యాలయంలో నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం స్థానిక ఏరియా హాస్పిటల్ నందు రోగులకు, చికిత్స పొందుతున్న వారికి, గర్భిణీ మహిళకు బ్రెడ్లు,పండ్లు పంపిణీ చేశారు. అనంతరం టీడీపీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్ నందు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు టీడీపీ నాయకులు మాట్లాడుతూ భారత రాజకీయ చరిత్రకు వన్నె తెచ్చిన పాలనతో వెనుకడుగువేయని పోరాటపటిమతో, సాధించేవరకు విరామం ప్రకటించని కార్యదక్షతతో కోట్లాది మందికి స్ఫూర్తినిచ్చే చంద్రబాబు నాయుడి జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆంధ్రప్రదేశ్ ని స్వర్ణద్రప్రదేశ్ గా మారుస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలలో భాగంగా కావలి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత కావలి శాసనసభ్యులు కావ్య క్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఏపీకి చంద్రబాబు సీఎం కావడం, కావలి నియోజకవర్గంకి ఎమ్మెల్యేగా కావ్య క్రిష్ణారెడ్డి కావటం సంతోషంగా, గర్వకారణంగా ఉందన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యునతి కొరకు ప్రతి క్షణం ఆలోచించే వ్యక్తి అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా చంద్రబాబు నాయుడు పాలన సాగిస్తున్నారని రాష్ట్రన్ని అన్ని రంగాలలో అగ్రగామిగా నిలిపారని తెలిపారు. నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాభివృద్ధికి పాటుపడటంలో భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, పోతుగంటి అలేఖ్య, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## తెలుగు వారి మేథస్సు ను ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి చంద్రబాబు

### చేజర్ల వేంకటేశ్వర రెడ్డి కార్యాలయంలో ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు



**బ్యూరో రిపోర్టర్ పెన్ పవర్ నెల్లూరు - ఏప్రిల్ 20**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన సందర్భంగా కోవూరు లోని చేజర్ల వేంకటేశ్వర రెడ్డి కార్యాలయంలో నెల్లూరు పార్లమెంట్ ప్రధానకార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కేకే కట్ చేసి పెద్ద ఎత్తున జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చేజర్ల వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ అధికారంలో ఉన్నా,ప్రతిపక్షంలో ఉన్నా నిరంతరం ప్రజల సమస్యల కోసం పనిచేస్తున్న నిత్య శ్రామికుడు ,పోరాట యోధుడు చంద్రబాబు నాయుడు అన్నారు. భవిష్యత్తు అవసరాలపై అవగాహనతో, ముందుచూపుతో నిర్ణయాలు తీసుకొని, వాటిని అమలుపరిచిన పాలనాధ్యక్షుడు చంద్రబాబు అని నేటి తరాలు గురించే కాకుండా భవిష్యత్తు తరాలు గురించి కూడా ఆలోచించి నిర్ణయాలు తీసుకుంటారు అన్నారు. గతములో ముందు చూపుతో అయన తీసుకున్న నిర్ణయాల వలన వస్తున్న సంపద తోటే ఈరోజు రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు నడుస్తున్నాయి అన్ని ఈరోజు ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రతి గ్రామం నుండి కూడా దేశ,విదేశాల్లో సాఫ్ట్ వేర్ ఉద్యోగాలు చేసే వారు ఉన్నారంటే, దానికి కారణం చంద్రబాబు అని తెలిపారు. ఎన్ని విమర్శలు వచ్చినా, లెక్క చేయకుండా ఐ టి రంగాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా రాజకీయంగా నష్టపోయినా పర్లేదు కానీ,రాష్ట్రం మాత్రం నష్టపోకూడదనేదే అయన ఆలోచన చాలా మంచిదన్నారు. ఆయన ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో దేశంలోనే మొదటి సరిగా రాష్ట్రంలో విద్యుత్ సంస్కరణలు తెచ్చారు అని అది ఆరోజు తెలుగుదేశం పార్టీకి రాజకీయంగా నష్టం చేసినప్పటికీ,ఆ తర్వాత దేశమంతా ఆ సంస్కరణలు అమలు చేశారు. నేడు విద్యుత్ రంగం ఈ విధంగా ఉందంటే దానికి నాడు చంద్రబాబు తెచ్చిన సంస్కరణలె కారణం అన్నారు. చంద్రబాబు నాయుడు జన్మదిన సందర్భంగా ఆయనకు కోవూరు ప్రజల తరుపున,పార్టీ నాయకులు,కార్యకర్తల తరుపున జన్మదిన శుభాకాంక్షలు తెలియచేస్తూ,వారు భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటూ వారికి భగవంతుడు అయు, ఆరోగ్యాలు ప్రసాదించాలని కోరుకుంటూ, ఆయనకు మరొక్కసారి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంతంగి రాము, ఇంటూరి విజయ్ కుమార్,ఇందుపూరు మురళీ కృష్ణ రెడ్డి,బుదవరపు శివకుమార్, కుక్కంటి గోపాల్,గౌర్రిపాటి నరసింహ,సజ్జా అశోక్,అజిగంటి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## 23వ తేదీ లోపల ఈ కేవైసీ పూర్తి చేసుకోండి

### తహసిల్దార్ కృష్ణారెడ్డి


**సీతారాంపురం పెన్ పవర్ -ఏప్రిల్ 19**

సీతారాంపురం మండలంలోని రేషన్ కార్డుదారులందరికీ తెలియజేయుట ఏమనగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పౌరసరఫరాల శాఖ వారి ఆదేశానుసారం శ్రీయుత సంయుక్త కలెక్టర్ శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు వారి సూచనల మేరకు రైస్ కార్డులో ఉన్న ప్రతి కుటుంబ సభ్యులు సంబంధిత రేషన్ షాప్ డీలరు లేదా గ్రామ రెవెన్యూ అధికారి ద్వారా ఈ నెల 23వ తేదీ లోపు ఈ కేవైసీ ప్రక్రియను పూర్తి చేసుకోవాలి. రైస్ కార్డులో నమోదై నేటికీ ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరూ వారి యొక్క ఆధార్ కార్డును సమీప ఆధార్ కేంద్రం నందు అప్డేట్ చేసుకొని వెంటనే ఈ కేవైసీ కూడా పూర్తి చేసుకొనవలెను. అలా ఈ కేవైసీ పూర్తికాని సభ్యులకు తదుపరి నెల నుండి నిత్యవసర సరుకులు నిలిపి వేయబడును. మరియు ఇంకను ఈ కేవైసీ పూర్తికాని సభ్యుల జాబితాను సంబంధిత రేషన్ షాప్ డీలర్ వద్ద అందుబాటులో ఉంచడం అయినది కావున మండలంలోని అందరూ చౌక ధరల దుకాణదారులు మరియు సంబంధిత గ్రామ రెవెన్యూ అధికారులు సదర్ జాబితాలోని సభ్యులకు అవగాహన కల్పించి ప్రతి ఒక్క వాయిస్ కార్డు లోని సభ్యులకు ఈ కేవైసీ పూర్తి చేయాలి మరియు గ్రామంలో లేని వారికి సమీప బంధువుల చేత తెలియపరచి వారికి కూడా ఈ కేవైసీ పూర్తి చేయాలని ఈ విషయం ప్రతి ఒక్క రైస్ కార్డు దారుణకు తన వంతు బాధ్యత వహించి. ఈ కేవైసీ పూర్తి చేసుకున్న వలసిందిగా శనివారం మీడియా సమావేశంలో తహసిల్దార్ కృష్ణారెడ్డి తెలిపారు.

## ఊరూరా సీఎం నారా చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు వేడుకలు

**వెంకటాచలం, (పెన్ పవర్) ఏప్రిల్ 20**

సర్వేపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో అన్ని మండలాల్లో సీఎం చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సంబరాలు ఘనంగా జరిగాయి. అభిమాన నేత పుట్టినరోజు వేడుకల్లో ఉత్సాహంగా పాలుపంచుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు. సీఎం బర్త్ డే వేడుకల్లో భాగస్వాములైన జనసేన, భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు. పెద్దఎత్తున కేక్ కటింగ్ కార్యక్రమాలు చేపట్టిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు. రోగులకు పండ్లు పంపిణీ, అన్నదానం వంటి సేవా కార్యక్రమాలు జరిగాయి.



# జన సంద్రమైన మహిళల సమక్షంలో మాలేపాటి సోదరుల ఆధ్వర్యంలో చంద్రన్న జన్మదిన వేడుకలు







**దగదర్తి పెన్ పవర్- ఏప్రిల్ 20**

ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు దగదర్తి మండలంలో మాలేపాటి సోదరుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగాయి. అత్యధిక సంఖ్యలో పాల్గొన్న మహిళలతో వెలుపోడు సెంటర్లోని ఎన్టీఆర్ సుజల స్రవంతి ప్రాంగణం కిక్కిరిసింది. తెలుగుదేశం పార్టీ శ్రేణుల సమక్షంలో భారీ కేకును కట్ చేసి బాణాసంచా పేల్చి జై చంద్రబాబు, జై తెలుగుదేశం అంటూ నినాదాలతో పార్టీ శ్రేణులు హోరెత్తించారు. 2000కు పైగా మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా దగదర్తి మండల టిడిపి యువనేత మాలేపాటి భాను, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, మాలేపాటి సుబ్బానాయుడు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి ప్రదాతకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ త్వరలో నందమూరి బాలకృష్ణ, నారా లోకేష్ చేతుల మీదుగా నందమూరి తారక రామారావు మరియు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం చేపించి తమ చిరకాల కోరిక తీర్చుకుంటామని ప్రజల సమక్షంలో నారా చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా తెలియజేశారు.

## శ్రీ నారాయణ స్వామికి ప్రత్యేక పూజలు





**చంద్రశేఖరపురం, పెన్ పవర్, ఏప్రిల్ 20**

చంద్రశేఖరపురం మండలం మిట్టపాలెం గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ నారాయణ స్వామి దేవస్థానంలో శ్రీ నారాయణ స్వామి దైవ నామ స్మరణతో అత్యంత భక్తిశ్రద్ధలతో భక్తులు పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామివారిని పలు రకాల పుష్పాలతో అలంకరించారు. ఆదివారం స్వామివారికి ప్రీతికమైన రోజు కావడంతో ఉదయం నుంచి దర్శనానికి భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ నారాయణస్వామి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహబాబు మరియు శ్రీ నారాయణ స్వామి దేవస్థానం వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వివిధ ప్రాంతాల నుండి భక్తులు వచ్చి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ నారాయణస్వామి మూల విగ్రహమూర్తికి, శ్రీదేవి భూదేవి సమేత విష్ణుమూర్తి ఉత్సవమూర్తులను అర్చకులు వివిధ రకాల పూలమాలలతో అలంకరించి పంచామృతాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. నారాయణస్వామి అభిషేకోత్సవం అర్చకులు మంకాల శివ ప్రసాద్ శర్మ వేదమంత్రాలతో ఘనముగా నిర్వహించారు ఆలయ ప్రాంగణంలోని గోశాలలో గోపూజ కార్యక్రమం నిర్వహించారు తదుపరి భక్తులు మహా నైవేద్యంతో వేడుకగా భజంత్రీల మేళతాళాల నడుమ ఆలయం చుట్టూ ప్రదక్షిణాలు చేసి స్వామివారికి నైవేద్యం సమర్పించారు. అర్చకులు భక్తులను ఆశీర్వదించి భక్తులందరికీ స్వామివారి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. అనంతరం భక్తులకు ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో శ్రీ నారాయణస్వామి దేవస్థాన కమిటీ మాజీ చైర్మన్ దుగ్గిరెడ్డి జయ రెడ్డి కుటుంబ సభ్యులు, కొంగలవీటి శేషారెడ్డి, చావా సుబ్బయ్య, సుబ్బరాయుడు టీచర్, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## పేద ముస్లిం మైనార్టీల ప్రయోజనాల కోసమే వక్ఫ్ సవరణ

### బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరావు

**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 20**



పేద, బలహీన ముస్లిం వర్గాల ప్రయోజనాల కోసమే సవరణ చట్టం ప్రవేశపెట్టడం జరిగిందని జిల్లా బిజెపి అధ్యక్షులు సగం శ్రీనివాసులు స్పష్టం చేశారు ఆదివారం నాడు పొదిలి పట్టణంలోని బెల్లంకొండ నగర్ లో గల బిజెపి మండల కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ వక్ఫ్ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా, కబ్జాలకు గురికాకుండా ఉండేందుకు, ఆయా ఆస్తులను సద్వినియోగ పరుచుకోవడం ద్వారా వచ్చే ఆదాయాన్ని ఆర్థికంగా వెనకబడి ఉన్న ముస్లింలతో పాటు వితంతు ముస్లిం మహిళల సంక్షేమానికి వినియోగించాలన్నదే కేంద్ర ప్రభుత్వంలోని ప్రధాని నరేంద్ర మోడీ ప్రధాన ఆశయమని ఆయన చెప్పారు కొన్ని ముస్లింలపై ఆదిపత్యం చలాయించే సంఘాలు, కులం పేరుతో ఆర్థిక వనరులను కాజేసే స్వార్థపరుల ఆట కట్టించేందుకే ముస్లిం లకు చెందిన ఒకఫ్ బిల్లు సవరణ ప్రతిపాదనలు రూపొందించడం జరిగిందన్నారు జిల్లా బిజెపి అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి మాట్లాడుతూ ముస్లింల ఒకపు చట్టం యొక్క విధివిధానాలను వివరించారు భారత రాజ్యాంగం ద్వారా ఒకపు చట్టం ఏర్పడింది కాదన్నారు అలాగే ఇది ధార్మిక సంస్థ కాదని కేవలం పరిపాలన సంస్థ మాత్రమేనని విజయలక్ష్మి చెప్పారు ఈ బోర్డు ఏర్పడినప్పటి నుండి ఇప్పటికే ఐదుసార్లు చట్ట సవరణలు జరిగిన విషయాన్ని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు పేద ముస్లిం వర్గాలకు న్యాయం చేయాల నే సదుద్దేశంతో భారత ప్రధాని నరేంద్ర మోడీ ఉన్నతమైన ఆశయంతో చట్ట సవరణ ప్రతిపాదనలు తీసుకొని వచ్చారని విజయలక్ష్మి చెప్పారు ఇందులో తప్పేముందని ఆమె ప్రశ్నించారు టర్కీ, సిరియా, ఇరాక్, ఇరాన్, సుడాన్, జోర్డాన్, ఈజిప్ట్, లేబ నాన్, లాంటి దేశాల్లో వ కుఫ్ బోర్డులు లేవని ఆమె చెప్పారు బంగ్లాదేశ్, పాకిస్తాన్ దేశాల్లో ముస్లింల ఒకపు బోర్డులు ఉన్నప్పటికీ, వాటికి సంబంధించిన ఆస్తులు ప్రభుత్వాల ఆధీనంలో ఉన్న విషయాన్ని ఆమె గుర్తు చేశారు దోషాలతో కూడిన ముస్లిం వకుఫ్ చట్ట సవరణ కోసం నరేంద్ర మోడీ ప్రభుత్వం ముందుకు వచ్చిందని, ఈ విషయంలో ముస్లిం మైనారిటీ వర్గాలు అపోహ పడాల్సిన పనిలేదని విజయలక్ష్మి చెప్పారు సమావేశంలో బిజెపి రాష్ట్ర కన్వీనర్ కళ్యాణ చక్రవర్తి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గునుపూడి భాస్కర్, జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి నరాల శ్రీనివాసరెడ్డి, జిల్లా బిజెపి మైనారిటీ విభాగపు కన్వీనర్ సయ్యద్ మహమ్మద్ భాష, మండల ముస్లిం మైనారిటీ కన్వీనర్ షేక్ బాషా, మండల బిజెపి అధ్యక్షులు దోర్నాల రమణారెడ్డి, పట్టణ బిజెపి అధ్యక్షులు యుద్ధం మహేష్, మండల ముస్లిం మైనారిటీ కార్యదర్శి షేక్ రఫీ తదితరులు మాట్లాడారు.

## అంబేద్కర్ జయంతి వేడుకలను జయప్రదం చేయాలి



**వలేటివారిపాలెం పెన్ పవర్ ఏప్రిల్ 20**

మండలంలోని శాఖవరం గ్రామంలో ఈనెల 27వ తేదీన జరుగు అంబేద్కర్ జయంతి వేడుకలను జయప్రదం చేయాలని ఆదివారం శాఖవరం అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి వేడుకలకు ప్రధాన వక్తలుగా జి ఆర్. అంబేద్కర్, ఎన్ జె. విద్యాసాగర్, ఏ. ఉదయ భాస్కర్ హాజరవుతారని తెలియజేశారు. వక్తలుగా పల్నాటి శ్రీరాములు, బండి గోవిందయ్య, పాలేటి కోటేశ్వరరావు హాజరవుతారని తెలిపారు. బహుజన కళామండలి వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి ఉదయ భాస్కర్ బృందం చే పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని, 27వ తేదీ సాయంత్రం 6 గంటలకు ప్రారంభమయ్యే అంబేద్కర్ జయంతి వేడుకల్లో కందుకూరు నియోజకవర్గంలోని దళిత బహుజన ప్రజా సంఘాల నాయకులు, అంబేద్కర్ వాదులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## అభివృద్ధి ప్రదాత చంద్రన్న వందేళ్లు జీవించాలి

### టీడీపీ నియెజక వర్గ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు



**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెనపవర్ ఏప్రిల్ 20**

ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు అందించి రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తున్న,అభివృద్ధి ప్రదాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వందేళ్లు జీవించాలని టీడీపీ నియజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు, ఆదివారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 75వ జన్మదిన వేడుకలను పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా భారీకేకును నాయకుల కార్యకర్తలమధ్య కట్ చేసి సంబరాలు నిర్వహించారు, ఎన్టీఆర్ తర్వాత రాష్ట్రానికి విజన్ వున్నా నాయకుడు చంద్రన్న మనకు దొరకడం మన అదృష్టం అని,ఆయన నాయకత్వంలో మనమందరం నడుచుకోవడం గొప్పగా ఉందని అన్నారు, రెండు తెలుగు రాష్ట్రాలలో చంద్రబాబునాయుడుచేసిన శాశ్వత అభివృద్ధి కార్యక్రమాలు చిరస్థాయిగా నిలిచిపోయాయని అన్నారు, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఐదేళ్లఅభివృద్ధి పది నెలలలోనే జరిగిందని, పార్టీ కోసం శ్రమించిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఇచ్చి గౌరవపదవులు అందించారని తెలిపారు, మన ముఖ్య మంత్రి 75ఏళ్లలో నవ యువకుడిలా రాష్ట్రం కోసం పనిచేయడం, ప్రజలకు మంచి చేయాలని తపించడం చూస్తుంటే, ఆయానబాటలోనే నడవాలని అందరు కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రా నాయకులు నాలగాటి మల్లికార్జుననాయుడు, ఏ యమ్ సి చైర్మన్ చేకూరి సుబ్బారావు,పట్టణ అధ్యక్షులు మస్తాన్ వలి, అనుమాల శెట్టి సుబ్బారావు,కొత్తమాసు సుబ్రహ్మణ్యం, తోటమహేష్ నాయుడు, మంత్రునాయక్, గొల్ల సుబ్బారావు,తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి మారుపేరు చంద్రబాబు నాయుడు



**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ ఏప్రిల్ 20**

రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు అందించి, రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడునిండు నూరేళ్లు వర్ధిల్లాలని, అభివృద్ధి అంటేనే చంద్రబాబు నాయుడని జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ డాక్టర్ మన్నే రవీంద్ర అన్నారు. ఆదివారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకను ఆయన వైద్యాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టీడీపీ పార్టీని బలోపేతం చేస్తున్న కార్యకర్తలను, నాయకులను చంద్రబాబు నాయుడు తగిన గుర్తింపు ఇస్తారని, మనం కుడా ఆయనకు అండగా నిలవాలని అన్నారు.కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక పది నేలాలలోనే ఎంతో అభివృద్ధి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు షేక్ జీలాని, వడ్లముడి లింగయ్య, వెన్న వెంకటరెడ్డి, వేగినాటి ఆత్మ వెంకటేశ్వర్లు,పోతిరెడ్డి రమణారెడ్డి, ముస్లిం యూత్ సొసైటీ అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్, వూట్ల సీత రామయ్య,మేకల బాధరయ్య,తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద ఓబినేనిపల్లె లో పిడుగుపాటుకు ఇద్దరు యువకుల మృతి

## గొర్రెల కాపరికి తీవ్ర గాయాలు

**బేస్తవారిపేట పెన్ పవర్ ఏప్రిల్ 20**

ప్రకాశం జిల్లా బెస్తవారిపేట మండలం పెద్దఓబినేని పల్లె గ్రామం లోని ఎస్సీ కాలనీలో ఆదివారం సాయంత్రం అకస్మాత్తుగా పిడుగులు పడడంతో క్రికెట్ ఆడుతున్నటువంటి ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. మరో గొర్రెల కాపరి కి తీవ్ర గాయాలు అయ్యాయి. పెద్ద ఓబినేనిపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీ సమీపములో క్రికెట్ ఆడుతూ ఉండగా ఆదివారం సాయంత్రం ఉరుములతో కూడిన పిడుగులు పడడంతో గోసిపాతల ఆకాష్ (16) మరియు పులి గుజ్జు సన్నీ (18) అక్కడికక్కడే మృతి చెందారు. అదే ప్రాంతంలో గొర్రెలు మేపుకుంటున్న మరో గొర్రెల కాపరి నాగం తిరుపతి అనే వ్యక్తి తీవ్ర గాయాలు కావడంతో కంభం లోని వైద్యశాలలో చికిత్సల నిమిత్తం చేర్పించారు. ఒకసారిగా ఎదురుగాలులు పిడుగులు పడడంతో కాలనీలకు చెందిన ఇరువురు యువకులు మృతి చెందడంతో ఆ కాలనీలో విషాదఛాయలు అమ్ముకున్నాయి. సుజాత, రోషయ్య దంపతులకు ఏకైక కుమారుడు ఆకాష్ మృతి చెందడం తో తల్లిదండ్రులు,ముగ్గురు అక్క చెల్లెలు బంధువులు రోదనలు సైతం చూపరులను కంటతడి పెట్టిస్తున్నాయి. సురేష్,కుమారి దంపతుల ఏకైక కుమారుడు పిడుగుపాటుకు మృతిచెందనంతో మృతిని ఏకైక చెల్లి తల్లిదండ్రులు బంధువులు విలపిస్తున్నారు. ఆకాష్ కంభం ఓ ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో డిగ్రీ చదువుతుండగా, సన్నీ ఇంటర్మీడియట్ సెకండియర్ పూర్తి అయినట్లు సమాచారం. గొర్రెల కాపరి నాగం తిరుపతయ్య స్వగ్రామం తర్లుపాడు మండలం ఉమ్మారెడ్డి పల్లె గ్రామం కాగా అక్కడ గొర్రెల మేపుకునేందుకు అనుకూలంగా లేకపోవడంతో గత 20 రోజుల క్రితం గొర్రెలతో పాటు




తిరుపతయ్య పెద్ద ఓబినేనిపల్లి గ్రామంలో ఉంటూ గొర్రెలు మేపుకుంటున్నట్లు సమాచారం. అయితే సాయంత్రం వేళ గొర్రెల మేపుకొని ఇంటికి తిరుగు వస్తుండగా పిడుగుల దాటికి తిరుపతయ్య కింద పడిపోవడంతో స్వల్ప గాయాలైనట్లు గ్రామస్తులు తెలిపారు. క్రికెట్ ఆడటానికి వెళ్లి పిడుగుపాటుకు మృతి చెందిన యువకులు ఒకే కాలానికి చెందిన వారు కావడం మరియు ఇరు కుటుంబాల వారు బంధువులు కావడంతో పెద్ద ఓబినేని పల్లె ఎస్సీ కాలనీ వాసులు తీవ్ర విషాదంలో ఉన్నారు. మృతదేహాలను పోస్టుమాస్టర్ నిమిత్తం కంభం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. గ్రామ రెవిన్యూ అధికారి స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. బేస్తవారిపేట ఎస్సై రవీంద్రారెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# టి.ఎన్.యు.ఎస్ ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు





**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు ఏప్రిల్ 20**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 75వ పుట్టినరోజు సందర్భంగా ఆదివారం ఒంగోలు లోని సూర్యశ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ నందు తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో మోతుకూరి రవీంద్ర కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ట్రస్ట్ లోని దివ్యాంగుల పిల్లలకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమం లో ట్రస్ట్ వ్యవస్థాపకులు మండవ మురళీ కృష్ణ, టి.ఎన్.యు.ఎస్ రాష్ట్ర అధ్యక్షులు మన్నం శ్రీనివాస్, చెరుకూరి పూర్ణ చంద్రరావు, కొత్తగొర్ల వెంకట్రావు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అర్రెబోయిన రాంబాబు యనమల ఆంజనేయులు, బాపూజీ, గోరంట్ల శ్రీను, ట్రస్ట్ చైర్ పర్సన్ షేహనాజ్, ట్రస్ట్ సెక్రటరీ షేక్ సర్దార్ భాష తదితరులు పాల్గొన్నారు.

# ఆకుపాటి ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు



**పామూరరు, పెన్ పవర్, ఏప్రిల్20.**

రాష్ట్ర ముఖ్యమంత్రి, విజనరీ లీడర్, అభివృద్ధికి ఆధ్యుడు నారా చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు సందర్భంగా పామూరు పట్టణంలోని నెల్లూరు రోడ్డు నందుగల ఆకుపాటి క్యాంపు కార్యాలయం నందు ఆకుపాటి వెంకటేష్, నీరు కట్టు నాయబ్ రసూల్ మరియు మిత్రుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి నారా చంద్రబాబునాయుడు కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆకుపాటి మాట్లాడుతూ అభివృద్ధి ఆంధ్ర ప్రదేశ్ ఒక్క చంద్రబాబు నాయుడుకి సాధ్యమని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ సమపాళ్లలో జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, ఆకుపాటి మిత్రులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యశాల డైరెక్టర్లను సన్మానించిన ఆకుపాటి

**పామూరు, పెన్ పవర్ ఏప్రిల్ 20**

కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణ ప్రభుత్వ వైద్యశాల (సిహెచ్ సి)కు డైరెక్టర్లుగా (అభివృద్ధి కమిటీ మెంబర్లుగా) కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పామూరు పట్టణానికి చెందిన సీనియర్ టిడిపి నాయకులు నర్సింగు సాంబయ్య, షేక్ ముబీనా మౌలాలీలను నియమించడం జరిగింది. ఈ సందర్భంగా హాస్పిటల్ డైరెక్టర్లుగా ఎన్నికైన వారిరువురిని ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ స్వీట్స్ తినిపించి శాలువాలతో పూలదండలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు ఆకుపాటి వెంకటేష్ మిత్రులు పాల్గొన్నారు.



# రెస్టారెంట్లు లాడ్జిలను తనిఖీ చేసిన కొమరోలు ఎస్సై నాగరాజు

**జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు విస్తృత తనిఖీలు.**
**రెస్టారెంట్ లో మద్యం విక్రయాలు చేయరాదని, మద్యం సేవించరాదని హెచ్చరించిన ఎస్సై.**
**లాడ్జిలలో కొత్త వ్యక్తులకు గదులను అద్దెకు ఇచ్చే సమయంలో వారి పూర్తి వివరాలు నమోదు చేసుకోవాలి.**
**అనుమానస్పద వ్యక్తులుగా భావిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి.**





**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 20**

ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు కొమరోలు లోని రెస్టారెంట్లను, లాడ్జిలను కొమరోలు ఎస్సై నాగరాజు తమ సిబ్బందితో కలిసి శనివారం రాత్రి ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు చేశారు .ఆ సందర్భంగా ఆయన రెస్టారెంట్ నిర్వాహకులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. రెస్టారెంట్లలో మద్యం, ఇతర మత్తు పదార్థాలు పానీయాలు విక్రయించరాదని,అలాగే మద్యం సేవించే వారిని అనుమతించవద్దని తెలిపారు. పోలీసుల సూచనలు సలహాలు నిబంధనలను అతిక్రమించే రెస్టారెంట్ల యజమానులపై తగు చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అలాగే లాడ్జీల నిర్వాహకులు కూడా పోలీసువారి నిజమనిబంధనలకు లోబడి లాడ్జిలు లు నిర్వహించాలని, కొత్త వ్యక్తులకు గదులు అద్దెకిచ్చే సమయంలో వారి పూర్తి వివరాలను, వారి ఆధార్ నెంబర్ను, ఫోన్ నెంబర్ను తప్పనిసరిగా రిజిస్టర్లో నమోదు చేయాలన్నారు. అనుమానాస్పద వ్యక్తులు గా భావిస్తే వెంటనే సమాచారాన్ని తమకు తెలియజేయాలని ఎస్ఐ నాగరాజు లాడ్జి నిర్వాహకులకు పలు సూచనలు సలహాలు ఇస్తూ హెచ్చరించారు. ఆ కార్యక్రమంలో పలువురు పోలీసు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

# శివం శరణాలయంలో నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు

**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు ఏప్రిల్ 20**

ఒంగోలు సంతపేట లోని శివం శరణాలయం నందు సీఎం నారాచంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకను... ఒంగోలు పార్లమెంటరీ తెలుగు మహిళా కార్యదర్శి మండవ లావణ్య ఆధ్వర్యంలో.... శరణాలయంలోని వృద్ధుల సమక్షంలో సమాజ సేవకులు మండవ మురళీకృష్ణ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండవ మురళీకృష్ణ మాట్లాడుతూ అమరావతి రూపి శిల్పి నవ్యాంధ్ర సృష్టికర్త విజన్ ఉన్న నాయకుడు భారత రాజకీయాల్లో 50 సంవత్సరాల పైగా ఉండి దేశ అభివృద్ధికి దోహదపడిన చంద్రబాబు 75




వసంతాలు పూర్తి చేసుకొని నిండు నూరేళ్లు మీ సేవలు మీ సమాజానికి వినియోగించాలని యువతకు ఆదర్శంగా నిలవాలని కోరారు. ఈ సందర్భంగా నగరంలోని అనాధలు, పేదలు 300 మందికి అన్నదానం నిర్వహించారు. సియం చంద్రబాబు నాయుడు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుండ్లకమ్మ సేవా సమాఖ్య అధ్యక్షుడు మండవ సుబ్బారావు, శివం ఫౌండేషన్ చైర్మన్ గొల్లపూడి శ్రీహరి, మోటుపల్లి వెంకటేశ్వర్లు ( చౌదరి), దేవా రెడ్డి, శరత్ బాబు, తదితరులు పాల్గొన్నారు.



# రామదూతస్వామి ఆశ్రమ ఆధ్వర్యంలో హైవే పై చలివేంద్రం ఏర్పాటు






**గుడ్లూరు, పెన్ పవర్, ఏప్రిల్ 20:**

వేసవికాలం కావడం భానుడు భగభాగలాడుతూ ఉండటంతో వేసవితాపం ప్రజలపై తీవ్రప్రభావం చూపుతోంది. ప్రజలకు, ముఖ్యంగా రహదారి ప్రయాణికులకు కొంతమేరా వేసవితాపం తీర్చేందుకు శ్రీరామదూత స్వామి ఆశ్రమం ఆధ్వర్యంలో హైవేపై చలివేంద్రాన్ని ఆదివారం ప్రారంభించారు. దీనిని ఆశ్రమ నిర్వాహకులు హనుమంతరావు చౌదరి చేతుల మీదుగా ప్రారంభించి, రహదారి ప్రయాణికులకు, వాహన చోదకులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా ఆశ్రమ నిర్వాహకులు హనుమంతరావు చౌదరి మాట్లాడుతూ రామదూతస్వామి ఆశీస్సులతో హైవే పై వెళ్ళే వాహనదారుల సౌకర్యార్థం, ముఖ్యంగా లారీ డ్రైవర్ల కొరకు చలివేద్రం ప్రారంభించడం జరిగినదని, వాటితో పాటు ఇతర వాహనాల్లో వెళ్ళే వారికి మజ్జిగ పంపిణీ చేయడం జరిగినదన్నారు. జాతీయ రహదారిపై ప్రయాణించే వాళ్ళ సౌకర్యార్థం చలివేంద్రం మూడు నెలలపాటు నిర్వహించడం జరుగుతుందన్నారు.

# ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే ను జయప్రదం చేయండి సయ్యద్ హనీఫ్

**సిఐటియు జిల్లా నాయకులు**

**పామూరు, పెన్ పవర్, ఏప్రిల్20.**

మే డే రోజున జరుగు ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్క కార్మికుడు, ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు సయ్యద్ హనీఫ్ పిలుపునిచ్చారు. పామూరు సిఐటియు మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మే ఒకటి తేదీన ప్రపంచ కార్మికుల దినోత్సవం లో అందరూ పాల్గొని జెండా ఆవిష్కరణలు, ర్యాలీలు ,సభలు, జరుపుకోవాలని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మికుల మీద ఉన్న చట్టాలను కార్మికుల హక్కుల కోసం, వారి అభివృద్ధి కోసం వినియోగించాలని అన్నారు. కనీస వేతనాలు అమలు చేయడం లేదని పని గంటలు పెంపు లాంటి చర్యలు దేశవ్యాప్తంగా ఐక్యమై నిర్వహించాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు .ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి కొమ్మలపాటి మాల్యాద్రి మాట్లాడుతూ కార్మికులందరూ ఉదయం ఎనిమిది గంటలకు అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కార్మికులందరూ హాజరై కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు.ఈ సమావేశం షేక్ అల్లాబక్ష అధ్యక్షతన జరిగింది. ఆర్టిసి పోస్టర్ ఇమామ్ హుస్సేన్ భాష వీఆర్ఏ సంఘం షేక్ మస్తాన్ జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.



# పండుగ వాతావరణంలో ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తెలుగు ప్రజల ఉన్నతే చంద్రబాబు లక్ష్యం -ముఖ్యమంత్రి 75వ జన్మదినం సందర్భంగా శ్రీ అంకమ్మ తల్లి దేవస్థానంలో ప్రత్యేక పూజలు

టిడిపి కార్యాలయంలో భారీ కేక్ కటింగ్ కార్యక్రమం -పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా చంద్రబాబు గారి జన్మదిన వేడుకలు

అన్నా క్యాంటీన్లో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు

సీఎం జన్మదినం సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ -ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు





**కందుకూరు పెన్ పవర్, ఏప్రిల్ 20:**
ప్రజా సంక్షేమ ధ్యేయంగా తెలుగు ప్రజల ఉన్నతి లక్ష్యంగా అహర్నిశలు అలుపెరగని కృషి చేస్తున్న ప్రియతమ నేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని కందుకూరు శాసనసభ్యులు నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన సందర్భంగా కందుకూరు పట్టణంలోని శ్రీ అంకమ్మ తల్లి అమ్మవారి గుడి వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు 108 కొబ్బరికాయలు కొట్టి చంద్రబాబు నాయుడు గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని మనసారా కోరుకున్నారు. నియోజకవర్గ పార్టీ నాయకులతో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముందుగా స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన సందర్భంగా పార్టీ ఆఫీసు నందు ఏర్పాటుచేసిన భారీ కేకును నాయకులు, కార్యకర్తలు సమక్షంలో కట్ చేసి బాబు కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పట్టణంలోని వెంకటనారాయణ బజార్ వద్ద గల అన్నా క్యాంటీన్లో ఎమ్మెల్యే స్వయంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రజలకు స్వయంగా వడ్డించి, పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి అన్న క్యాంటీన్ వద్ద భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అభివృద్ధి జరిగింది అంటే అది ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు పాలనలోనే జరిగిందని, గత వైసిపి పాలనలో రాష్ట్రాన్ని అభివృద్ధికి కాకుండా అరాచకానికి మొదటి స్థానంలో ఉంచారని ఎమ్మెల్యే విమర్శించారు. ఈ రాష్ట్రానికి మళ్లీ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు వస్తేనే ఐదు కోట్ల మంది ప్రజలు బాగుపడాలనే ఉద్దేశంతో గత సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు చంద్రబాబు నాయుడు కి పట్టం కట్టారని తెలిపారు. తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి 40 సంవత్సరాలుగా నిర్విరామంగా శ్రమిస్తూ నిత్య నూతన విధానాలతో రాష్ట్రాన్ని ఆర్థికంగా పారిశ్రామికంగా అగ్ర భాగాన నిలిపిన ధార్మికుడు చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. రాష్ట్ర అభివృద్ధి ప్రదాత విజన్ కలిగిన నాయకుడిని ప్రతిక్షణం ప్రజా సంక్షేమమే ప్రతి ఆలోచన అభివృద్ధి మనతో దూసుకుపోతున్న ఆయన విజన్ ఆయన ఉత్సాహం నేటి యువతకు నేతలకు ఆదర్శం అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమం వైపు పరుగులు పెడుతోందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడి 45 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడం జరుగుతుందని ఇలాంటి ముఖ్యమంత్రి పదికాలాలపాటు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నాను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలియజేశారు. ముందుగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాలతో నియోజకవర్గ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కందుకూరు పట్టణంలోని ఏరియా హాస్పిటల్, మరియు స్వర్ణ స్వయంకృషి వికలాంగుల పాఠశాల లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75వ జన్మదినం సందర్భంగా రోగులకు విద్యార్థులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం, లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు వేముల గోపాలరావు, పార్టీ నాయకులు ఉప్పుటూరి శ్రీనివాసరావు, కంద్రా మాల్యాద్రి, చిలకపాటి మధుబాబు, షేక్ రఫీ, యడ్లపల్లి సుబ్బారావు, అల్లం వెంకటేశ్వర్లు, నాదెళ్ల వెంకటరమణయ్య, బెజవాడ ప్రసాద్, కూనం నరేంద్ర, ముచ్చు శ్రీనివాసరావు, వడ్డెళ్ళ రవిచంద్ర, షేక్ మున్నా, ముచ్చు వేణు, సవిడిబోయిన వెంకటకృష్ణ, మోదడుగు వెంకటేశ్వర్లు, కొత్తూరి వెంకట సుధాకర్, మురారిశెట్టి సుధీర్, చుండూరి శ్రీను, మహర్షి శీను, శ్రీహరి నాయుడు, కావలి ఏసుదాసు, పులి నాగరాజు తలతోటి మస్తాన్, తలమంచి బ్రహ్మయ్య, వలేటి వెంకటేశ్వర్లు వడ్లమూడి చెంచు నారాయణ షేక్ నజీర్, రూబీ, షేక్ గౌస్ బాషా పట్టణ మహిళా అధ్యక్షురాలు ముచ్చు లక్ష్మీరాజ్యం, కల్లూరి శైలజ బత్తిన ఆదెమ్మ, పువ్వాడి మౌనిక అన్ని వార్డు, గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు, మహిళలు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ సీతారామ స్వామి వారి కళ్యాణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

చంద్రబాబు నాయుడు

75వ జన్మదిన సందర్భంగా కేక్ కటింగ్





**ఉలవపాడు పెన్ పవర్, ఏప్రిల్ 20**
మండలంలోని కరేడు పంచాయితీ ధర్మారెడ్డి సంఘంలో శ్రీ సీతారాముల స్వామి వారి దేవస్థానం నందు జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణ కార్యక్రమంలో ఆదివారం కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కి పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు భక్తిశ్రద్ధలతో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేద ఆశీర్వాదం చేసి ఎమ్మెల్యే కి తీర్థప్రసాదాలు అందజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన సందర్భంగా ఉలవపాడు మండలం కరేడు పంచాయతీ ధర్మారెడ్డి సంఘంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మహిళలు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కేకు ను కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు కట్ చేసి చంద్రబాబు నాయుడు కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్ర స్వామి ఆశీస్సులతో చంద్రబాబు నాయుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆలయ వార్షికోత్సవంలో ఎమ్మెల్యే ముత్తుముల



**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 20**
రాచర్ల చెరువు సమీపంలో శ్రీ గంగమ్మ తల్లి ఆలయ మొదటి వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన తిరునాళ్ళ కార్యక్రమంలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, బెస్త సంఘం సోదరులు ఎమ్మెల్యే ను పూలమాల శాలువా ఏసి ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కటిక యోగానంద్ పార్లమెంట్ నాయకులు గోపిరెడ్డి జీవన్ రెడ్డి, కుప్పా రంగసాయి, గిద్దలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య , రాచర్ల పంచాయతీ నాయకులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పందలపాడులో ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు



**కందుకూరు పెన్ పవర్,ఏప్రిల్ 20**
మండలంలోని పందలపాడు గ్రామంలోని జాషువా కాలనీలో గల రూబెన్ మెమోరియల్ చర్చి ఆవరణలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసినట్లు నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మోషే మాట్లాడుతూ అమరావతి సృష్టికర్త , అలుపెరగని పోరాటయోధుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతాంగానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును పూర్తిచేసి రైతుల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకోనున్న రైతుభాంధవుడని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి , సంక్షేమ రంగాలలో భారతదేశంలో మొదటి స్థానంలో నిలబెట్టడంకోసం 75 సంవత్సరాల వయసులో కూడా నిత్యశ్రామికుడిలా కష్టపడుతున్నాడని అటువంటి మహానాయకుడికి మనం అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పేదప్రజల పక్షపాతి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదినోత్సవ వేడుకలలో పాలుపంచుకోవడం నాఅదృష్టంగా భావిస్తున్నానన్నారు. కేక్ కటింగ్ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు కంజుల రామచంద్రారెడ్డి , కంజుల రంగారెడ్డి , పుట్టా వెంకట్రామిరెడ్డి , ఉప సర్పంచ్ వర్ల నరేష్ , గోచిపాతల లింగయ్య , కన్నెదారి బ్రహ్మనాయుడు , గౌడపేరు యోబు , వర్ల జోసఫ్ కిషోర్ , పిల్లిపోగు జయకుమార్ , పిల్లిపోగు విజయ్ కుమార్ , వర్ల నరసింహ రావు , గోచిపాతల ప్రకాశం , వర్ల రాజేష్ బాబు , చేవూరి నాగేశ్వరరావు , వర్ల పేతురు , గోచిపాతల దావీదు , గోచిపాతల నవీన్ , గోచిపాతల అనీల్ , వర్ల సామ్యేలు , వర్ల టార్జన్ , గోచిపాతల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాదాల రవీంద్ర ఆధ్వర్యంలో ఘనంగా చంద్రబాబు జన్మదినోత్సవ వేడుకలు





**కందుకూరు పెన్ పవర్, ఏప్రిల్ 20:**
పట్టణ పరిధిలోని 25వ వార్డులో టిడిపి నాయకులు మాదాల రవీంద్ర ఆధ్వర్యంలో ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేకు ఏర్పాటు చేసిన రవీంద్ర కేక్ కట్ చేసి టిడిపి నాయకులు, కార్యకర్తలతో సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతూ నిరంతరం ప్రజల కోసం అభివృద్ధి కోసం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి ఏడు దశాబ్దాలు దాటిన యువకునిగా ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తున్నారని ఆయన మరెన్నో జన్మల దినోత్సవ వేడుకలు జరుపుకొని ప్రజలకు అండగా నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ సంస్కృతిలో అంగరంగ వైభవంగా జరిగిన వార్షికోత్సవ వేడుకలు













**కందుకూరు పెన్ పవర్, ఏప్రిల్ 20**
శ్రీ సంస్కృతి పాఠశాల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా, సందడిగా, ఆధ్యాత్మికత, సాంస్కృతికత మేళవింపుతో అంగరంగ వైభవంగా జరిగాయి. విద్యార్థుల ప్రతిభా ప్రదర్శనలతో, గౌరవనీయుల ఉత్సాహవర్ధక సందేశాలతో ఈ కార్యక్రమం స్ఫూర్తిదాయక వేదికగా నిలిచింది. కార్యక్రమం మహత్తరమైన దీపప్రజ్వలనంతో ప్రారంభమైంది. ఈ శుభప్రద కార్యాన్ని పాఠశాల కరస్పాండెంట్ లక్ష్మీ నరసింహం, చెంచమ్మ , పాఠశాల ఛైర్మన్ కొంకా చంద్రశేఖర్, ప్రిన్సిపాల్ డి. శివకుమార్, వైస్ ప్రిన్సిపాల్ శోభారాణి , అకడమిక్ కోఆర్డినేటర్ శకుంతల, ముఖ్య అతిథిగా విచ్చేసిన మోటివేషనల్ స్పీకర్ అభిషేక్ సింగంశెట్టి కలిసి విద్యా జ్యోతిని వెలిగించారు. వేదికపై విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, సంగీతం, నాటికలు, సమకాలీన అంశాలపై సందేశాత్మక ప్రదర్శనలు ప్రేక్షకుల మన్ననలు పొందాయి. ప్రతి ప్రదర్శన కూడా విద్యార్థులలోని చురుకుదనం, సృజనాత్మకతకు నిదర్శనంగా నిలిచింది. చైర్మన్ కొంకా చంద్ర శేఖర్ మాట్లాడుతూ ఇలాంటి వేడుకలు విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే కాక, వారి ప్రతిభను ప్రపంచానికి చాటే వేదికలుగా నిలుస్తాయి. మేము విద్యకు విలువలతో కూడిన బాటలో నడిపించడమే లక్ష్యంగా పెట్టుకున్నాం అని అన్నారు. అతిథిగా విచ్చేసిన అభిషేక్ సింగంశెట్టి తన స్ఫూర్తిదాయక ప్రసంగంలో విద్యార్థులను కలలు కంటూ, కృషితో విజయాన్ని సాధించాలంటూ ఉద్బోధించారు. సాధించాలన్న తపన, పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యమే. మీరు కలలు కంటూ, ఆ కలల కోసం నిలకడగా ప్రయాణిస్తే విజయం మీ దారి చూస్తుంది అంటూ ఆయన అందరినీ ఆకట్టుకున్నారు. కరస్పాండెంట్ లక్ష్మీ నరసింహం, చెంచమ్మ విద్యార్థుల ప్రదర్శనలను హృదయపూర్వకంగా అభినందించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో వైస్ ప్రిన్సిపాల్ శోభారాణి , అకడమిక్ కోఆర్డినేటర్ శకుంతల , ఉపాధ్యాయ బృందం కీలక పాత్ర పోషించారు. ఈ వేడుక విద్యా, సాంస్కృతిక రంగాలలో పాఠశాల స్థాయిని మరింత ఉన్నతంగా చాటింది.

## ఘనంగా గార్ల పేట ఉన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకలు



**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 20**
మర్రిపూడి మండలం లోని గార్లపేట గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి శనివారం రాత్రి వార్షికోత్సవ వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు ఈ వేడుకలకు తెలుగుదేశం పార్టీ నాయకులు జి వెంకటేశ్వర్లు డి కోటేశ్వరరావు తదితరులు ముఖ్య అతిథులుగా విచ్చేశారు పాఠశాల ఎస్ ఎం సి చైర్మన్ డాక్టర్ పల్లా వెంకట మురళి బాబు ఆధ్వర్యంలో గ్రామస్తుల సహకారంతో నిర్మించిన కళా ప్రాంగణం, డైనింగ్ హాల్, ఆర్వో ప్లాంట్ల ను ప్రారంభించారు ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించడం ద్వారా ఉన్నత స్థానాలకు చేరుకొని, తమ తల్లిదండ్రుల ఆశలు ఆశయాలను సఫలం చేయాలని కోరారు అలాగే పాఠశాల అభివృద్ధికి సహాయ సహకారాలు అందించిన దాతలకు ప్రత్యేకంగా అభినందించారు అలాగే పాఠశాలలో నిర్మాణాలకు సహకరించిన దాతలను ఈ సందర్భంగా సత్కరించారు అనంతరం విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను, విద్యార్థులు, అధ్యాపకులు తల్లితండ్రులను ఎంతగానో ఆకట్టుకున్నాయి బొమ్మిరెడ్డి పల్లెకు చెందిన కాంట్రాక్టర్ తూము కృష్ణారెడ్డి వార్షికోత్సవ సందర్భంగా భోజన సదుపాయం కల్పించారు అలాగే పాఠశాల ఇంగ్లీషు ఉపాధ్యాయులు మీ ఆదినారాయణ పోడియం ను బహూకరించారు కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిక్షాలు, ఎంపీటీసీ కొండారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ డి నరసింహారావు, యుటిఎఫ్ సీనియర్ నాయకులు వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎడిటర్ వ్యూ

### క్రాస్ రోడ్స్ లో అవంతి.. ఎటు చూసినా బాబాయ్ కి ఇబ్బందులేనా?

వైసీపీకి మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్ పార్టీకి రాజీనామా చేసిన తర్వాత ప్రస్తుతం రాజకీయంగా ఖాళీగానే ఉన్నారు. ఆయన తన విద్యాసంస్థలను చూసుకోవడానికే పరిమితయ్యారు. అయితే ఆయన వైసీపీకి రాజీనామా చేసి నెలలు గడుస్తున్నా ఏ పార్టీలో చేర్చుకోవడానికి ఎవరూ ఇష్టపడటం లేదు. కానీ అవంతి ట్రయల్స్ మాత్రం ఆపడం లేదు. చివరకు కార్పొరేటర్ గా ఉన్న తన కుమార్తె ను కూడా ఇటీవల మేయర్ పై అవిశ్వాసం తీర్మానం సందర్భంగా రాజీనామా చేయించారు. అయినా సరే అవంతి శ్రీనివాస్ ను మాత్రం ఎవరూ నమ్మడం లేదు. ఆయన మళ్లీ తమ పార్టీలోకి వస్తే రాజకీయంగా ఇబ్బందులే తప్ప అనవసరమన్న అభిప్రాయానికి వచ్చినట్లుంది.

**వైసీపీకి రాజీనామా చేసి...**

వైసీపీకి ఎందుకు రాజీనామా చేశారని అడిగితే తనకు ప్రాధాన్యత వైసీపీ లో లభించలేదని అవంతి శ్రీనివాస్ చెప్పారు. అయితే ఆయన జీవితంలో తొలిసారి మంత్రి అయింది వైసీపీ ప్రభుత్వంలోనే అన్న సంగతి మరచిపోయారు. పార్టీని వీడాలనుకుని ఫిక్స్ అయినప్పుడు ఏదో ఒక ఆరోపణ చేయడం తప్పించి గతంలో రాజకీయాల్లో ఉన్నప్పటికీ ఏ పార్టీ అయినా ఇంత ప్రయారిటీ అవంతి శ్రీనివాస్ కు ఇచ్చిందా? అని వైసీపీ నేతలు ప్రశ్నిస్తున్నారు. అందుకే ఆయన చేసిన ఆరోపణలకు వాల్యూ లేకుండా పోయిందని, ఆయన ఎటు గాలి ఉంటే అటు.. ఎక్కడ అధికారం ఉంటే అటువైపు తిరిగే ప్రొద్దతిరుగుడు పువ్వులా ఉన్నారంటూ ఆయనపై తీవ్రమైన విమర్శలు వినపడుతున్నాయి.

**జనసేనలో చేరాలన్నా...**

వైసీపీకి రాజీనామా చేసిన తర్వాత అవంతి శ్రీనివాస్ జనసేనలో చేరేందుకు ప్రయత్నించారని సమాచారం. అయితే అక్కడ నుంచి గ్రీన్ సిగ్నల్ రాలేదని తెలిసింది. అవంతి శ్రీనివాస్ చేరికకు విశాఖ జనసేన నేతలతో పాటు రాష్ట్ర స్థాయి నేతలు కూడా అభ్యంతరం తెలిపారు. దీంతో ఆయన చేరికకు రెడ్ సిగ్నల్ పడటంతో ఇక అవంతి శ్రీనివాస్ ఖాళీగానే కూర్చున్నారు. సమయం వచ్చినప్పుడు వారే పిలుస్తారులే అన్న ధీమాతో ఉన్నారు. క్యాస్ట్, క్యాష్ వంటి క్వాలిఫికేషన్లు పుష్కలంగా ఉన్న తనను ఏ పార్టీ అయినా తీసుకుంటుందన్న నమ్మకంతో ఉన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా కాకపోయినా మళ్లీ పార్లమెంటు సభ్యుడిగానైనా పోటీ చేసే అవకాశం దక్కుతుందని భావిస్తున్నారు.

**క్యాడర్ మాత్రం...**

రెండున్నరేళ్లు మంత్రి పదవిలో ఉన్న అవంతి శ్రీనివాస్ టీడీపీపైనా, జనసేన పైన చేసిన కామెంట్స్ ను ఇప్పుడు రీపోస్ట్ చేస్తున్నారు ఆ పార్టీ అభిమానులు. ఇటువంటి నేతలను చేర్చుకోవద్దంటూ సోషల్ మీడియాలో కూడా నేతలకు సందేశాలను పంపుతున్నారు. అంతే కాదు రేపు మళ్లీ అధికారం పోతే అవంతి శ్రీనివాస్ లాంటి వాళ్లు ఉండరని, అందుకే వారిని దరి చేరనివ్వవద్దని కోరుతున్నారు. కానీ అవంతి శ్రీనివాస్ మాత్రం తాను త్వరలోనే జనసేనలో చేరతానని సన్నిహితుల వద్ద వ్యాఖ్యానిస్తున్నారు. 2014 ఎన్నికల్లో అవంతి శ్రీనివాస్ తెలుగుదేశం పార్టీ నుంచి పార్లమెంటు సభ్యుడిగా గెలిచారు. అంతకు ముందు ప్రజారాజ్యం పార్టీలోనూ ఆయన 2009 లో ఎమ్మెల్యేగా ప్రజారాజ్యం పార్టీ నుంచి ఎన్నికయ్యారు. తర్వాత వైసీపీలో చేరి రాజీనామా చేసి ఖాళీగానే ఉన్నారు. మరి అవంతిని ఎవరు చేర్చుకుంటారన్నది మాత్రం ఇంకా తెలియరాలేదు.

# చంద్రబాబు గురించి ఈ విషయం ఒకరిద్దరికే తెలుసు

- మొదటి పేజీ తరువాయి

ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు తెలిస్తే చంద్రబాబు వెంటనే స్పందించేవారని తెలిపారు. అనేక మంది విద్యార్థులకు సకాలంలో ఫీజులు చెల్లించి వారి చదువులకు ఆటంకం కలగకుండా చూశారని వివరించారు. ఇది ఆయన సేవా దృక్పథానికి, విద్యార్థుల పట్ల ఉన్న ప్రేమకు నిదర్శనమని అన్నారు. అంతేకాకుండా, చంద్రబాబును 'నిలువెత్తు నిఘంటువు' గా అభివర్ణించిన పెమ్మసాని, ఆయన నుంచి తాను ఎన్నో విషయాలు నేర్చుకున్నానని, ముఖ్యంగా అమెరికాలో స్థిరపడే సమయంలో ఆ స్ఫూర్తి ఎంతగానో ఉపయోగపడిందని తెలిపారు. అమరావతి వంటి బృహత్తర ప్రాజెక్టును చేపట్టాలనే సంకల్పం, శ్రమదానం, జన్మభూమి వంటి కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకురావడం వంటివి ఆయన దార్శనికతకు నిదర్శనాలని కొనియాడారు. ఔటర్ రింగ్ రోడ్డు వెడల్పు విషయంలో చంద్రబాబు దూరదృష్టిని పెమ్మసాని ప్రత్యేకంగా ప్రస్తావించారు. కేంద్రం 70 మీటర్ల వెడల్పుకు అనుమతిస్తే, భవిష్యత్ అవసరాల దృష్ట్యా దాన్ని 140 మీటర్లకు పెంచాలని చంద్రబాబు పట్టుబట్టారని, ఇందుకోసం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తో అర్ధరాత్రి ఒంటిగంటకు సమావేశమై ఒప్పించారని గుర్తు చేసుకున్నారు.

ఇలాంటి ముందుచూపు, పట్టుదల తనను ఎంతగానో ప్రభావితం చేశాయని పెమ్మసాని

చంద్రశేఖర్ పేర్కొన్నారు. చంద్రబాబు జన్మదినం సందర్భంగా ఆయన ప్రసంగాలతో కూడిన పుస్తకం ఆవిష్కరణ కార్యక్రమం ఇవాళ ఏపీ అసెంబ్లీ హాల్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ కూడా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూనే పైవ్యాఖ్యలు చేశారు.

## కుష్బూ ఎక్స్ అకౌంట్ ను హ్యాక్ చేశారు!

- మొదటి పేజీ తరువాయి

దర్శనమిస్తున్నాయి కుష్బూ తన ఇన్‌స్టాగ్రామ్ పేజీలో ఒక సందేశాన్ని పోస్ట్ చేస్తూ ఈ విషయాన్ని వెల్లడించారు. "నా ట్విట్టర్ ఖాతా హ్యాకింగ్ కు గురైంది. దానిని ఎలా పునరుద్ధరించాలో ఎవరికైనా తెలిస్తే, దయచేసి చెప్పండి. ఇది చాలా అత్యవసరం" అని ఆమె తన పోస్టులో రాశారు. గత తొమ్మిది గంటలకు పైగా తాను తన ట్విట్టర్ ఖాతాలోకి లాగిన్ కాలేకపోతున్నానని ఆమె వివరించారు. "నా ఐడీ, పాస్‌వర్డ్ పనిచేయడం లేదు. ఎన్నిసార్లు ప్రయత్నించినా లాగిన్ అవ్వడం కుదరడం లేదు. నా ట్విట్టర్ పేజీలో ఎలాంటి పోస్టులు పెట్టలేకపోతున్నాను... అప్‌డేట్ చేయలేకపోతున్నాను" అని ఖుష్బూ పేర్కొన్నారు. ఖాతాను తిరిగి పొందేందుకు ప్రయత్నాలు చేస్తున్నానని, ఒకవేళ తన ఖాతా నుంచి ఏవైనా అసాధారణమైన పోస్టులు లేదా కార్యకలాపాలు కనిపిస్తే తనకు తెలియజేయాలని ఆమె కోరారు. "అప్పటి వరకు, నేను ఇన్‌స్టాగ్రామ్‌లో అందుబాటులో ఉంటాను" అని ఆమె తెలిపారు.

ఖుష్బూ పోస్ట్ చేసిన కొద్దిసేపటికే అది వైరల్‌గా మారింది. అభిమానులు, అనుచరులు ఆమెకు మద్దతు తెలుపుతూ, ఖాతాను తిరిగి పొందేందుకు పలు సూచనలు ఇస్తూ కామెంట్లు చేస్తున్నారు.కొన్ని వారాల క్రితమే మరో ప్రముఖ నటి త్రిష ట్విట్టర్ ఖాతా కూడా ఇలాగే హ్యాకింగ్‌కు గురైన సంగతి తెలిసిందే. అప్పట్లో ఆమె ఖాతా నుంచి క్రిప్టోకరెన్సీకి సంబంధించిన ప్రచార పోస్టులు దర్శనమిచ్చాయి. ఇప్పుడు ఖుష్బూ ఖాతా కూడా హ్యాకర్ల చేతికి చిక్కడంతో, ప్రముఖుల సోషల్ మీడియా ఖాతాల భద్రతపై మరోసారి ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం ఖుష్బూ తన ట్విట్టర్ ఖాతాను పునరుద్ధరించుకునే పనిలో నిమగ్నమై ఉన్నారు. ఈ ప్రక్రియ పూర్తయ్యే వరకు, ఆమె ట్విట్టర్ ఖాతా నుంచి వచ్చే ఎలాంటి అనుమానాస్పద పోస్టుల పట్ల అయినా అప్రమత్తంగా ఉండాలని అభిమానులకు, ఫాలోవర్లకు సూచించారు.

## నాన్నగారికి పుట్టినరోజు శుభాకాంక్షలు..

- మొదటి పేజీ తరువాయి

నారా చంద్రబాబు నాయుడు గారూ. వెరీ హ్యాపీ బర్త్ డే" అని మంత్రి లోకేశ్ ట్వీట్ చేశారు. ఈ ట్వీట్‌కు ఓ ఆసక్తికర వీడియోను కూడా జోడించారు.

## ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నియోజకవర్గం.. పిఠాపురంలో దళితులపై గ్రామ బహిష్కరణ

- మొదటి పేజీ తరువాయి

గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద దళితులు ధర్నా చేశారు. చనిపోయిన వ్యక్తి కుటుంబానికి నష్టపరిహారంగా సుమారు 2 లక్షల 75 వేల రూపాయలు ఇచ్చేందుకు అంగీకారం జరిగింది. తాము చేయని తప్పుకి నష్టపరిహారం ఎందుకు చెల్లించాలంటూ అగ్రవర్ణాల పెద్దలు సమావేశమయ్యారు. దళితులను దూరం పెట్టాలని, దళితులకు ఏ విధమైన సాయం చేయకూడదని తీర్మానించారు. గ్రామంలో ఉన్న దళితులకు ఏ విధమైన వస్తువులను విక్రయించరాదంటూ అగ్రవర్ణాలు తీర్మానించాయి. ఈ తీర్మానం మీరితే వారి పైన కూడా చర్యలు తీసుకుంటామని వ్యాపారులను అగ్ర కుల పెద్దలు హెచ్చరించారు. దీంతో.. నిన్నటి నుంచి దళితులకు ఏ విధమైన వస్తువులను, తినుబండారాలను అమ్మకుండా షాపులు యజమానులు అమానుషంగా ప్రవర్తించారు. ఈ ఘటన సభ్య సమాజం సిగ్గుపడేలా చేసింది. ఇప్పటికీ కుల అహంకార భావనతో ఆంధ్రాలోని గ్రామాలు రగిలిపోతుండటంపై నెటిజన్లు మండిపడ్డారు.

## జమ్మూ కాశ్మీర్‌లో వానల బీభత్సం.. విరిగిపడిన కొండచరియలు.. ముగ్గురు సజీవ సమాధి

- మొదటి పేజీ తరువాయి

ఈ వరదల్లో ముగ్గురు మృతి చెందారు. దాదాపు 200 మందిని వరదలనుంచిరక్షించారు. రాంబన్‌లోని సెరి బాగ్నా లో మేఘాల విస్ఫోటనం సంభవించింది. దీంతో పెద్ద ఎత్తున వరదలు సంభవించాయి. ఈ వరద్లో అకిబ్ అహ్మద్ ,మొహమ్మద్ సాకిబ్ సహా ముగ్గురు మరణించారని అధికారులు తెలిపారు. మరికొందరు గల్లంతై ఉండొచ్చని అనుమానిస్తున్నారు. %వాణ=ఖీ% బృందాలు సహాయక చర్యలు ముమ్మరం చేశాయి. చంబా సేరిలో ముగ్గురు పిల్లలు వరదల్లో చిక్కుకున్నట్లు వారిని సురక్షితంగా తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు అధికారులు తెలిపారు. %జఞాఖీ% ,స్థానిక పోలీసు సిబ్బంది, %వాణ=ఖీ% సిబ్బంది ప్రభావిత ప్రాంతాల్లో సహాయకచర్యలు చేపట్టాయి.

జమ్మూ-శ్రీనగర్ జాతీయ రహదారిపై కొండచరియలు విరిగిపడటంతో రాకపోకలు నిలిచిపోయాయి. రహదారి సొరంగం ముందు కొండచరియలు విరిగిపడటంతో సహాయ చర్యలు

తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి. భారీ వర్షాలతో నష్రీ బనిహాల్ మధ్య ప్రాంతం అత్యధికంగా ప్రభావితం అయింది. పంథియాల్ సమీపంలోని రోడ్డులో ఒక భాగం పూర్తిగా కొట్టుకుపోయింది. కాశ్మీర్‌ను దేశంలోని మిగిలిన ప్రాంతాలతో కలిపే ఏకైక రహదారి, 250 కిలోమీటర్ల కీలకమైన హైవే వెంట వందలాది మంది ప్రయాణికులు చిక్కుకుపోయారని అధికారులు తెలిపారు. చిక్కుకుపోయిన వారందరినీ సురక్షితంగా తరలించారు. వాతావరణం మెరుగుపడి రోడ్డు పునరుద్ధరించబడే వరకు ప్రయాణికులు ఆ మార్గంలో వెళ్లకూడదని హెచ్చరించారు.

## వలలో పడిన 32.5 కిలోల బొచ్చ చేప

- మొదటి పేజీ తరువాయి

ఈ సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలంలో ఆదివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే... తంగళ్లపల్లి గ్రామానికి చెందిన గోలాడ నరేశ్ అనే మత్స్యకారుడు నిత్యం మిడ్ మానేరు జలాశయంలో చేపలు పడుతూ జీవనం సాగిస్తున్నాడు. ఆదివారం ఉదయం కూడా యథావిధిగా తన పడవలో జలాశయంలోకి వెళ్లి వల విసిరాడు. కొంత సమయం తర్వాత వల లాగేందుకు ప్రయత్నించగా, అది అసాధారణంగా బరువుగా ఉండటాన్ని గమనించాడు. ఏదో పెద్ద చేపే పడిందని భావించినా, ఇంత బరువు ఉంటుందని ఊహించలేదు. వల చిరిగిపోతుందేమోనన్న భయంతో, ఒంటరిగా లాగడం కష్టమని గ్రహించి, సమీపంలో ఉన్న మరో జాలరి సహాయం తీసుకున్నాడు. ఇద్దరు కలిసి అతి కష్టం మీద వలను ఒడ్డుకు లాగారు. వలలో చిక్కుకున్న భారీ చేపను చూసి నరేశ్‌తో పాటు అక్కడున్నవారు నివ్వెరపోయారు. అది భారీ సైజులో ఉన్న 'బొచ్చ' చేప. వెంటనే ఆ చేపను తూకం వేయగా, అది సరిగ్గా 32.5 కిలోల బరువు తూగింది. సాధారణంగా మిడ్ మానేరులో 5 నుంచి 10 కిలోల చేపలు దొరుకుతాయని, కానీ ఇంత పెద్ద చేప చిక్కడం చాలా అరుదని నరేశ్, ఇతర మత్స్యకారులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ భారీ చేప వార్త క్షణాల్లో చుట్టుపక్కల గ్రామాలకు పాకింది. నరేశ్ ఆ చేపతో దిగిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఇంత పెద్ద చేపను చూసేందుకు స్థానికులు, గ్రామస్తులు నరేశ్ ఇంటికి తరలివచ్చారు. సముద్రంలో దొరికేంత పెద్ద చేప తమ మిడ్ మానేరులో లభించడంపై వారు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఈ భారీ చేప నరేశ్‌కు నిజంగా జాక్‌పాట్ లాంటిదని పలువురు వ్యాఖ్యానించారు.

## ఏపీ, తెలంగాణలో ఘనంగా చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు

**పెన్ పవర్ డెస్క్:** ఏపీ సీఎం, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు. దీంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో సీబీఎన్ జన్మదిన వేడుకలను టీడీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆలయాల్లో నేతలు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. అలాగే పార్టీ ఆఫీసుల్లో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకుంటున్నారు. మంగళగిరిలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు చంద్రబాబు బర్త్‌డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఏకంగా 75 కిలోల కేక్ ను కట్ చేయడం విశేషం. ఈ వేడుకల్లో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రి అచ్చెన్నాయుడు, వర్ల రామయ్య, అశోక్ బాబు, టీడీ జనార్ధన్, ఏవీ రమణ, నన్నపనేని రాజకుమారి, వీవీవీ చౌదరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజినరీ లీడర్ చంద్రన్న పేరిట ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను నేతలు వీక్షించారు. హైదరాబాద్‌లోని ఎన్‌టీఆర్ ట్రస్టు

భవన్‌లో చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ఏపీ మాజీ మంత్రి సోమిరెడ్డి, టీటీడీ బోర్డు సభ్యుడు నర్సిరెడ్డి, పార్టీ నేత అరవింద్ కుమార్ గౌడ్, నందమూరి సుహాసిని హాజరయ్యారు.

అటు తిరుమల అలిపిరి మార్గంలో కూడా టీడీపీ కార్యకర్తలు ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా భారీగా కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. ఇక చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా ఆయనకు సోషల్ మీడియా వేదికగా బర్త్‌డే విషెస్ వెల్లువెత్తుతున్నాయి. వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు చంద్రబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

## చంద్రబాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన రేవంత్ రెడ్డి, షర్మిల

- మొదటి పేజీ తరువాయి

హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. ఆ భగవంతుడు మీకు ఆయురారోగ్యాలను ప్రసాదించాలని, ప్రజలకు మరింత సేవ చేసే శక్తినివ్వాలని కోరుకుంటున్నాను" అంటూ రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు. ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కూడా చంద్రబాబుకు బర్త్ డే విషెస్ తెలిపారు. "ముఖ్యమంత్రి చంద్రబాబు గారికి 75వ జన్మదిన శుభాకాంక్షలు. ఆ భగవంతుడు మీకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, ఆనందాన్ని ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా" అంటూ ఎక్స్ లో పోస్టు చేశారు.

## హైదరాబాదులో ప్రైవేట్ బస్ ఓనర్ల సమావేశం.. తనను పిలవలేదంటూ జేసీ ప్రభాకర్ రెడ్డి ఆగ్రహం

- మొదటి పేజీ తరువాయి

ఈ మీటింగ్ పెట్టిన బస్సు ఓనర్లకు ఎవరికీ సరైన అవగాహన లేదని విమర్శించారు.బస్సులను ఎలా నడపాలో తనకు బాగా తెలుసని జేసీ ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యానించారు. అయితే, ప్రైవేట్ బస్సు యజమానుల్లో కొందరు చేతకాని వాళ్ళు ఉన్నారని, వారి అసమర్థత కారణంగానే ప్రైవేట్ బస్సు రవాణా రంగం నష్టాలను చవిచూస్తోందని ఆయన ఆరోపించారు. అటువంటి వారే తమ బస్సులను లీజుకు ఇస్తున్నారని విమర్శించారు.బస్సులను లీజుకు ఇచ్చే విధానాన్ని తాను పూర్తిగా వ్యతిరేకిస్తున్నట్లు జేసీ స్పష్టం చేశారు. ముఖ్యంగా, లీజుకు తీసుకున్న బస్సులను అనంతపురం జిల్లాలో ఎట్టి పరిస్థితుల్లోనూ తిరగనివ్వబోమని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. "లీజుకు ఇచ్చిన బండ్లు అనంతపురం జిల్లాలో తిరగడానికి వీల్లేదు. ఎలా తిప్పుతారో చూస్తాం. సొంత బస్సులైతేనే తిరగాలి" అంటూ స్పష్టం చేశారు.హైదరాబాద్‌లో సమావేశమైన బస్సు యజమానుల సంఘం, ముందుగా బస్సులను లీజుకు ఇవ్వకూడదనే అంశంపై స్పష్టమైన తీర్మానం చేయాలని జేసీ ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆ తర్వాతే ఇతర విషయాల గురించి మాట్లాడాలని సూచించారు. బస్సు అసోసియేషన్‌లో ఎవరున్నా సరే, లీజు పద్ధతిని మాత్రం అనుమతించకూడదని ఆయన గట్టిగా చెప్పారు.

## ధైర్యం, సత్యాన్ని వారసత్వంగా పొందా..

- మొదటి పేజీ తరువాయి

సత్యం కోసం నిలబడాలని నేర్పారు" అని తెలిపారు. "నెహ్రూ కేవలం రాజకీయవేత్త మాత్రమే కాదు.ఆయన ఒక అన్వేషకుడు, ఆలోచనాపరుడు. ప్రమాదంలోకి నవ్వుతూ నడిచి, మరింత బలంగా బయటకు వచ్చిన వ్యక్తి. అందుకే అన్వేషించడం, ప్రశ్నించడం, ఆసక్తితో పరిశీలించడం వంటివి నా రక్తంలోనే ఉన్నాయి" అని రాహుల్ పేర్కొన్నారు. నెహ్రూ గురించి తన నాన్నమ్మ, మాజీ ప్రధాని ఇందిరా గాంధీ చెప్పిన విషయాలనూ ఆయన గుర్తు చేసుకున్నారు. "నెహ్రూతోపాటు గాంధీ, అంబేద్కర్, పటేల్, బోస్ వంటి మహనీయులు కూడా భయాన్ని ఎలా జయించాలన్నది మనకు నేర్పారు. గాంధీ సత్యం తప్ప మరేమీ లేకుండా బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఎదిరించారు.

మీరు కూడా అహింసకు కట్టుబడి ఉంటే, సత్యమే మీ ఏకైక ఆయుధం అవుతుంది" అని ఆయన పేర్కొన్నారు. "నేడు ఇండియాలో సత్యం ప్రమాదంలో పడింది. అందుకే నేను దాని కోసమే నిలబడాలని నిర్ణయించుకున్నాను. అందుకోసం ఎంత మూల్యం చెల్లించుకునేందుకైనా సిద్ధం" అని రాహుల్ తెలిపారు.

# ఆ జట్టు కాన్ఫిడెన్స్ పెరిగింది.. ఐపీఎల్ 2025 గెలుస్తుంది




**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2025 సక్సెస్ ఫుల్ గా దూసుకెల్తూ క్రికెట్ అభిమానులకు ఎంటర్ మెంట్ ఇస్తోంది. దాదాపు నెల రోజుల పాటు జరుగుతూ వస్తున్న ఈ సీజన్ ఐపీఎల్ లో ఫస్ట్ హాఫ్ ముగిసింది. అని జట్లు సగం మ్యాచ్ లు ఆడేశాయి. ఢిల్లీ క్యాపిటల్స్, పంజాబ్ కింగ్స్, గుజరాత్ 10 పాయింట్లతో టాప్-3లో ఉండగా.. లక్నో సూపర్ జయింట్స్ 8 పాయింట్లతో ప్లే ఆఫ్ రేస్ లో ఉంది. ఎన్నో అంచనాల మధ్య బరిలోకి దిగిన చెన్నై సూపర్ కింగ్స్, సన్ రైజర్స్ హైదరాబాద్, ముంబై ఇండియన్స్ పాయింట్ల పట్టికలో చివర్లో ఉన్నాయి. అయితే ఐపీఎల్ లో చివరి వరకు ఏ జట్టు ప్లే ఆఫ్ కు వెళ్తుందో చెప్పడం కష్టం. టీమిండియా మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ మాత్రమే ఏకంగా ఐపీఎల్ ట్రోఫీ ఏ జట్టు గెలుస్తుందో జోస్యం చెప్పాడు. ఐపీఎల్ 2025 ట్రోఫీని పంజాబ్ కింగ్స్ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశాడు. హర్భజన్ తన యూ ట్యూబ్ ఛానల్ లో మాట్లాడుతూ.. "కోల్‌కతా నైట్ రైడర్స్‌పై పంజాబ్ కింగ్స్ సాధించిన విజయం వారికి ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది. ఐపీఎల్ 2025 ట్రోఫీని పంజాబ్ కింగ్స్ గెలుచుకుంటుంది. ఒక జట్టు ఓడిపోయే మ్యాచ్ లో గెలిచినప్పుడు ఆ కాన్ఫిడెన్స్ చాలా బలాన్ని ఇస్తుంది. ఈ సంవత్సరం పంజాబ్ బాగా ఆడుతుందని భావిస్తున్నాను". అని ఈ మాజీ స్పిన్నర్ తెలిపాడు. ప్రస్తుతం పంజాబ్ కింగ్స్ ఆడిన 7 మ్యాచ్ ల్లో 5 విజయాలు సాధించి 10 పాయింట్లతో టేబుల్ టాప్ 3 లో కొనసాగుతుంది. శ్రేయాస్ అయ్యర్ సారధ్యంలోని పంజాబ్ కింగ్స్.. ఈ సారి చాలా బలంగా కనిపిస్తుంది. గత సీజన్ లో కోల్ కతా నైట్ రైడర్స్ కు ఐపీఎల్ టైటిల్ అందించిన అయ్యర్ పై ఈ సారి పంజాబ్ భారీగానే అసలు పెట్టుకుంది. మరో 7 మ్యాచ్ ల్లో 3 గెలిచినా పంజాబ్ ప్లే ఆఫ్స్ కు అర్హత సాధిస్తుంది.

# సూపర్ ఓవర్ అంటే నాకు ఇష్టం లేదు.. అందుకే ఫైనల్లో రిస్క్ చేశాను

**హైదరాబాద్ పెన్ పవర్:** 2019 ఐపీఎల్ ఫైనల్.. ముంబై ఇండియన్స్ తో చెన్నై సూపర్ కింగ్స్ ఫైనల్. చివరి ఓవర్ లో చెన్నై విజయానికి 9 పరుగులు కావాలి. అప్పటివరకు 80 పరుగులు అద్భుతంగా పోరాడిన వాట్సన్ ఔట్.. గెలవాలంటే మరో 2 బంతుల్లో 4 పరుగులు చేయాలి. మలింగా వేసిన ఫుల్ టాస్ కు శార్దూల్ ఠాకూర్ రెండు పరుగులు తీశాడు. చివరి బంతికి రెండు పరుగులు చేయాలి. ఈ దశలో మలింగా వేసిన స్లో యార్కర్ కు శార్దూల్ ఎల్బీడబ్ల్యూ రూపంలో వెనుదిరిగాడు. అంతే.. ముంబై ఒక్క పరుగు తేడాతో ఐపీఎల్ టైటిల్ గెలుచుకుంది. మరోవైపు చెన్నై అలాగే షాక్ లో ఉండిపోయింది. ఫైనల్ తర్వాత అందరూ మలింగా బౌలింగ్ ను మెచ్చుకున్నారు. ఐపీఎల్ లోనే కాదు ప్రపంచంలోనే బెస్ట్ బౌలర్లలో మలింగా ఒకడు. అయితే చివరి బంతికి రెండు పరుగులు కావాల్సిన దశలో మలింగా వేసిన స్లో యార్కర్ రోహిత్ ఇచ్చిన ఐడియా అంట. ఈ విషయాన్ని ఇటీవలే రోహిత్ శర్మ స్వయంగా వెల్లడించాడు. జతిన్ సప్రుతో జరిగిన ఇంటర్వ్యూలో రోహిత్ మాటాడుతూ.. "నా స్నేహితుడు (శార్దూల్ ఠాకూర్) నా ముందు ఆడుతున్నాడు. అతను ఎలా బ్యాటింగ్ చేస్తాడో.. అతని బ్యాట్ ఎలా స్వింగ్ అవుతుందో నాకు తెలుసు. చివరి బంతిని ఎలా వేయబోతున్నావో అని మలింగాను అడిగాను. అతను "నేను యార్కర్ వేస్తాను, బంతి రివర్స్ అవుతోంది" అని అన్నాడు. అందుకు నేను యార్కర్ మంచి ఆప్షన్. కానీ అతని బ్యాట్ కు ఇన్సైడ్ ఎడ్జ్ వస్తే ఫోర్ వెళ్తుంది. స్లో యార్కర్ వేయడం బెస్ట్ ఆప్షన్ అని..అతను సిక్స్ కొట్టినా పర్వాలేదు అని మలింగతో చెప్పాను. మ్యాచ్ ను సూపర్ ఓవర్ వరకు తీసుకెళ్లడం నాకు ఇష్టం లేదు. అందుకే రిస్క్ చేశాను". అని హోస్ట్ జతిన్ సప్రూతో జరిగిన



ఇంటర్వ్యూలో రోహిత్ శర్మ అన్నారు. మలింగా స్లో యార్కర్ వేయడంతో శార్దూల్ ఎల్బీడబ్ల్యూ రూపంలో ఔటయ్యాడు.

# పడిక్కల్ మాస్, కోహ్లీ క్లాస్... పంజాబ్ పై ఆర్సీబీ ఈజీ విక్టరీ




**పంజాబ్ కింగ్స్‌పై రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 7 వికెట్ల తేడాతో విజయం**

**విరాట్ కోహ్లీ (73బి) అజేయ అర్ధశతకం, దేవదత్ పడిక్కల్ (61) మెరుపు ఇన్నింగ్స్**

**పంజాబ్ కింగ్స్ స్కోరు 20 ఓవర్లలో 157/6**

**18.5 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించిన బెంగళూరు**

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2025 సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) మరో విజయాన్ని తమ ఖాతాలో వేసుకుంది. చండీగఢ్‌లోని ముల్లన్‌పూర్ మహారాజా యాదవీంద్ర సింగ్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ (పీబీకేఎస్) జట్టుపై ఆర్‌సీబీ 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. విరాట్ కోహ్లీ (73 నాటౌట్‌బీ 54 బంతుల్లో 7 ఫోర్లు, 1 సిక్స్), దేవదత్ పడిక్కల్ (61బీ 35 బంతుల్లో 5 ఫోర్లు, 4 సిక్సులు) అద్భుత అర్ధశతకాలతో రాణించడంతో ఆర్‌సీబీ సులభంగా లక్ష్యాన్ని ఛేదించింది. 158 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆర్‌సీబీకి తొలి ఓవర్‌లోనే ఎదురుదెబ్బ తగిలింది. ఫిలిప్ సాల్ట్ (1) అర్ష్‌దీప్ సింగ్ బౌలింగ్‌లో ఔటయ్యాడు. అయితే, క్రీజులోకి వచ్చిన దేవదత్ పడిక్కల్, మరో ఎండ్‌లో ఉన్న విరాట్ కోహ్లీతో కలిసి ఇన్నింగ్స్‌ను నడిపించాడు. ముఖ్యంగా పడిక్కల్ దూకుడుగా ఆడి పంజాబ్ బౌలర్లపై ఎదురుదాడి చేశాడు. కోహ్లీ, పడిక్కల్ కలిసి రెండో వికెట్‌కు కీలకమైన 103 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. పడిక్కల్ ఔటైన తర్వాత వచ్చిన కెప్టెన్ రజత్ పాటిదార్ (12) ఎక్కువసేపు క్రీజులో నిలవలేకపోయాడు. అయితే, విరాట్ కోహ్లీ చివరి వరకు క్రీజులో నిలిచి, బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్‌తో జట్టును విజయతీరాలకు చేర్చాడు. దీంతో ఆర్‌సీబీ 18.5 ఓవర్లలో 3 వికెట్లు మాత్రమే కోల్పోయి 159 పరుగులు చేసి విజయాన్ని అందుకుంది. పంజాబ్ బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్, హర్‌ప్రీత్ బ్రార్, యజ్వేంద్ర చాహల్ తలో వికెట్ పడగొట్టారు.



## నేహా మాలిక్ బ్లాక్ డ్రెస్ లో అదరగొట్టింది

# 'బలగం' వేణు 'ఎల్లమ్మ' కోసం వెన్నెలని దించేస్తున్నారా?

ఇంటిపెద్ద మరణం చుట్టూ అల్లుకున్నకథతో కమెడియన్ వేణు చేసిన మ్యాజిక్ ఇంతా అంతా కాదు. తొలి సారి దర్శకుడిగా మారి వేణు తెరకెక్కించి ప్రియదర్శ ప్రధాన పాత్రలో రూపొందించిన మూవీ %-%బలగం%-%. స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు ప్రొడక్షన్‌లో చిన్న సినిమాగా ఎలాంటి అంచనాలు లేకుండా నిర్మించిన ఈ సినిమా సంచలన విజయాన్ని సొంతం చేసుకోవడమే కాకుండా విమర్శకులని సైతం మెప్పించి అందరిచేత కంటనీరు పెట్టించింది. టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలిచిన ఈ సినిమా దర్శకుడిగా వేణుకు మంచి గుర్తింపుని తెచ్చి పెట్టింది. %-%బలగం%-% లాంటి ఎమోషనల్ డ్రామా తరువాత వేణు ఎలాంటి సినిమాతో ప్రేక్షకుల ముందుకొస్తాడా? అని అంతా ఎదురు చూస్తున్న వేళ మళ్లీ ఓ మట్టికథతో ప్రేక్షకుల్ని ఆశ్చర్యపరచడానికి రెడీ అవుతున్నాడు వేణు. తను డైరెక్ట్ చేస్తున్న తాజా మూవీ %-%ఎల్లమ్మ%-%. ముందు నానిని ఈ ప్రాజెక్ట్ కోసం అనుకున్నారు కానీ కుదరకపోవడంతో ఆ స్థానంలో నితిన్‌ని ఫైనల్ చేసుకున్నారు. దిల్ రాజు అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ ఎమోషనల్ డ్రామాని నిర్మించబోతున్నారు. హీరో నితిన్ మునుపెన్నడూ కనిపించని సరికొత్త పాత్రలో నటిస్తున్న ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఆ అంచనాలకు ఏమాత్రం తగ్గని స్థాయిలో దర్శకుడు వేణు ఈ సినిమాని డిజైన్ చేస్తున్నాడు. ఇప్పటికే రంగస్థల కళాకారుల్ని ఎంపిక చేసుకున్న వేణు ఇందులో హీరోయిన్‌గా సాయి పల్లవిని అనుకున్నారట. అయితే ఫైనల్‌గా కీర్తి సురేష్ ని ఎంపిక చేసుకున్నట్టుగా వార్తలు వినిపిస్తున్నాయి. నటనకు ఆస్కారం ఉన్న క్యారెక్టర్ కావడం, మహానటి, దసరా సినిమాల్లో కీర్తి సురేష్ నటించిన తీరుకు ముగ్ధుడైన వేణు తననే ఫైనల్ చేసుకున్నట్టుగా తెలుస్తోంది. ఇటీవలే కీర్తిసురేష్‌కు వేణు కథ వినిపించాడట. తన పాత్ర, దానికున్న ప్రాధాన్యత నచ్చడంతో కీర్తి సురేష్ %-%ఎల్లమ్మ%-%లో నటించడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసినట్టుగా వార్తలు వినిపిస్తున్నాయి. ఇంతకు ముందు నితిన్, కీర్తి సురేష్ కలిసి %-%రంగ్ దే%-% మూవీలో తొలిసారి నటించారు. %-%ఎల్లమ్మ%-% వీరిద్దరి కలయికలో రెండవ సినిమా కాబోతోంది. వర్? షాప్‌లు నిర్వహించి ఈ ఏడాది చివరలో షూటింగ్ ప్రారంభించి వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని దిల్ రాజు ప్లాన్ చేస్తున్నారట





## జాక్‌లో వైష్ణవి చైతన్య: ఎ రొమాన్స్ దట్ విల్ లీవ్ యు బ్రీత్‌లెస్

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com